# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

సంపుటి : 50 సంచిక : 03 వెల : రూ. 18/- పుటలు : 36

శ్రీ విశ్వావసు/పరాభవ నామ సంవత్సరం, ఫాల్గుణ-చైత్ర మాసములు మార్చి : 2026




ఉగాది & శ్రీరామనవమి శుభాకాంక్షలు

# శ్రీ సరస్వతీ విద్యాపీఠము - తెలంగాణ

## 2026 ఆచార్య ప్రశిక్షణ వర్గ ఏప్రిల్ 30 నుండి మే 21 వరకు

## ఆచార్య ప్రశిక్షణ వర్గలు - తేదీలు

| వర్గల | వివరములు | తేదీలు | రోజులు | శుల్కము |
|---|---|---|---|---|
| 1. | శిశువాటిక పూర్వార్థ ప్రశిక్షణ వర్గ (అరుణ నుండి 2వ తరగతి వరకు) | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 2. | శిశువాటిక ఉత్తరార్థ ప్రశిక్షణ వర్గ (అరుణ నుండి 2వ తరగతి వరకు) | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 3. | ప్రాథమిక పూర్వార్థ వర్గ (3,4,5 తరగతులు బోధించువారికి) | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 4. | ప్రాథమిక ఉత్తరార్థ వర్గ (3,4,5 తరగతులు బోధించువారికి) | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 5. | మాధ్యమిక, ఉన్నత పూర్వార్థ వర్గ (6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 6. | మాధ్యమిక, ఉన్నత ఉత్తరార్థ వర్గ (6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 5. | ఉన్నత పూర్వార్థ వర్గ (6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 6. | ఉన్నత ఉత్తరార్థ వర్గ (6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 7. | కార్యాలయ పూర్వార్థ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 8. | కార్యాలయ ఉత్తరార్థ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 9. | పి.ఇ.టి. పూర్వార్థ ప్రశిక్షణ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 10. | పి.ఇ.టి. ఉత్తరార్థ ప్రశిక్షణ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి 21.05.2026 ఉదయం వరకు | 20 | 6,000/- |
| 11. | సంస్కార సాధన వర్గ (4 నుండి 9 తరగతులు) | 5.04.2026 మధ్యాహ్నము నుండి 20.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 5,000/- |

వర్గ కేంద్రము :- శిక్షణకేంద్రము, శ్రీశారదాధామము, బండ్లగూడజాగీర్, భాగ్యనగరము.

సంప్రదింపులకు :-

1) శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు - ప్రాంత శైక్షణిక ప్రముఖ్ - 9030534548

2) శ్రీ తాయి చంద్రశేఖరగుప్త - శిక్షణకేంద్ర ప్రముఖ్ - 7013980719

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

కలియుగాబ్ది-5127/28, శాలివాహన శక సం. 1947/48, శ్రీ విశ్వావసు/ పరాభవ నామ సంవత్సరం ఫాల్గుణ-చైత్ర మాసములు

సంపుటి : 50, సంచిక : 03 , మార్చి 2026 , పుటలు : 36, వెల : రూ.18/-



సంపాదకులు

**డా॥ అన్నదానం వేం. సుబ్రహ్మణ్యం**

ప్రచురణ కర్త

**పసర్తి మల్లయ్య**

**సంపాదకమండలి**

రావుల సూర్యనారాయణ

రమా విశ్వనాథన్

గోపగోని సప్తగిరి

అన్నావఝ్ఝల శ్రీనాథ్

పతకమూరి శ్రీనివాసరావు

**ముద్రణ**

సాయి లిఖిత ప్రింటర్స్, ఖైరతాబాద్,
హైదరాబాద్-500004

**డి.టి.పి.**

**స్ఫూర్తి గ్రాఫిక్స్**

శ్రీ సరస్వతీ విద్యాపీఠము,
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004


**స్ఫూర్తి చందా వివరములు**

**స్ఫూర్తి వార్షిక చందా రూ॥ 220-00 లు**

యం.ఓ./ డి.డి. ద్వారా
శ్రీ సరస్వతీ విద్యాపీఠము పేరున
క్రింది చిరునామాకు పంపగలరు.


**శ్రీ సరస్వతీ విద్యాపీఠము**

ఇ.నెం. 6-3-597/ఎ/7,
వేంకటరమణ కాలనీ,
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.

ఫోన్ : 040-23316160, 23316084

**e - mail :sphoortissvp@gmail.com**


## అమృతవాణి

శ్లో॥ ఏకస్తపోద్విరధ్యాయ త్రిభిర్గానం చతుష్పథ: ।
పంచ సప్తకృషిశ్చైవ సంగ్రామం బహుభిర్జనై: ॥

**భావము :** ఒక్కడే కూర్చుని తపస్సు చేయాలి. ఇద్దరు కలిసి చదువుకోవాలి, ముగ్గురు కలిసి సంగీత సాధన చేయాలి. ప్రయాణానికి వెళ్ళేటప్పుడు నలుగురు కలిసి వెళ్ళాలి. అయిదుగురు కాని ఏడుగురు కాని కలిసి వ్యవసాయం చేయాలి. చాలా మందితో కలిసి యుద్ధానికి వెళ్ళాలి. ఇది జీవన పద్ధతి.

## ఈ సంచికలో . . .


| | |
|---|---|
| సంపాదకీయము | ... 04 |
| మన నూతన సంవత్సరం ఉగాది | ... 05 |
| పాఠశాలల్లో వందేమాతరం విధిగా పాడాలి | ... 07 |
| రుక్మిణి కల్యాణం చదవండి! | ... 09 |
| మహిళలో వున్న సప్తశక్తుల జాగృతం కోసమే సప్తశక్తి సంగం: జస్టిస్ మాధవీ దేవి | ... 11 |
| లిపిడ్ ప్రొఫైల్ అంటే ఏమిటి? | ... 15 |
| చిత్రమాలిక | ... 17 |
| శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు | ... 21 |
| లోకజ్ఞానం - 208 | ... 22 |
| ఎందుకు కుటుంబ వ్యవస్థ ఛిద్రమవుతున్నది! | ... 23 |
| పునాది అక్షరాస్యత ... | ... 25 |
| మహా సమ్మేళనం - మహా స్ఫూర్తిదాయకం | .. 27 |
| పసి హృదయం-పవిత్ర ఉదయం | ... 29 |
| పిల్లలు నేర్పిన పాఠాలు | ... 31 |
| వార్తలు | ... 33 |



Printed & Published by **Pasarti Mallaiah** on behalf of Sri Saraswathi Vidya Peetham (Owner) and Printed at **Sai Likhita Printers**, # 6-2-959, D.B.Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd - 500004 and Published at Sri Saraswathi VidhyaPeetham, # 6-3-597/A/7, Venkataramana Colony, Khairatabad, Hyd - 500004 (Publication Place) Editor : **Dr. Annadanam Venkata Subrahmanyam.**

# వికసిత భారత్ దిశగా కేంద్ర బడ్జెట్

2026 ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీమతి నిర్మాలా సీతారామన్ 9వ సారి ఉభయ సభలలో తన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. గతంలో రైల్వే బడ్జెట్ ప్రత్యేకంగా ఉండేది. గత కొన్ని బడ్జెట్‌ల నుండి దానిని కూడ దీనిలో విలీనం చేశారు. సాధారణంగా బడ్జెట్ అనగానే మా రాష్ట్రానికేమిచ్చారు? ఏ వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ఏవి తగ్గుతున్నాయి? ఉద్యోగులకు, వ్యాపారాలకు పారిశ్రామిక, కార్మిక, కర్షకాది రంగాల వారికి ఏం రాయితీలిస్తున్నారు ? ఉచితాలేమిస్తున్నారని ఆతురతతో ఎదురు చూస్తుంటారు. ఇవన్నీ ఇస్తే అది మంచి బడ్జెట్. ఇవ్వకపోతే అది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని భావించడం కద్దు. తెలియని వారలా భ్రమ పడ్డారంటే అర్థముంది. చదువుకున్న మేధావులు కూడ అదే భ్రమలో ఉండటమే దేశాభివృద్ధికి పెద్ద ప్రమాదం. అలాంటి బడ్జెట్‌లు ప్రవేశ పెడితే రాజకీయ లబ్ధికోసం ప్రజలనాకర్షించడం కోసం ఓటు బాంకు రాజకీయాల కోసమవుతుంది. వీటన్నిటికి తెరదించుతూ దేశ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వికసిత భారత్ వైపుకు పునాదులు వేస్తున్నట్లుగా గత కొన్ని బడ్జెట్‌లను లోతుగా పరిశీలిస్తే అవగతమవుతుంది.

ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు 2047 నాటి వికసిత భారత్ సాకారమవడానికి పునాదిలా నిలుస్తుందని ఉత్పాదకతను పెంచడంలో, ఉద్యోగావకాశాలకు, సుస్థిరాభివృద్ధికి, మౌలిక సదుపాయాలకు తగిన ప్రాధాన్యం కల్పించామని ప్రధాని పి.టి.ఐ. కిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో స్పష్టంగా పేర్కొన్నారు. తాత్కాలిక ప్రయోజనాలకు, ప్రజాకర్షక పథకాలకు ప్రాధాన్యత నీయకుండా దేశ దీర్ఘకాలికావసరాలకు, సంస్కరణలకు ప్రాధాన్యతనీయడం అభినందించదగిన విషయం. ప్రధాని వికసిత భారత్‌కు మేము నడుము కట్టాం. ముందడుగు వేస్తున్నాం అనడానికిది ప్రతీకగా ఉందనడంలో సందేహం లేదు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకనుగుణంగా దేశ రక్షణారంగాన్ని పటిష్ఠము మరియు ఆధునికీకరించుకోవలసిన అవసరమున్నందున ఆ విభాగానికి బడ్జెట్ పెంచడంలో ప్రభుత్వ దూరదృష్టి తెల్లమవుతోంది. రైల్వే శాఖకు 3 లక్షల కోట్లు కేటాయించడంతో పాటు సరకు రవాణాకు ప్రత్యేక కారిడార్లు. హైస్పీడు రైళ్ళ అనుసంధానత అభివృద్ధికి సంకేతంగా కనిపిస్తోంది. రహదారులు, విద్యుత్తు రంగాలకు కూడ ప్రాధాన్యత కల్పించారు. ఫార్మారంగంలో, ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ సెమీ కండక్టర్లు వంటి వాటిలో పెట్టుబడులు పెంచడం వలన ఉపాధి అవకాశాలు అంటే నూతన ఉద్యోగాలకు అవకాశాలు లభిస్తాయి.

ప్రధాని మాట్లాడుతూ 1) సంస్థాగత సంస్కరణలను ముందుకు తీసుకువెళ్ళడం, 2) నవకల్పనలను బలోపేతం చేయడం, 3) సులభతర పాలన నందించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యాలని ఆత్మ విశ్వాసంతో చెప్పడం దేశ విదేశీయులలో ధైర్యాన్ని నింపింది. కాబట్టే ఇప్పటికే 38 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదిరాయి. పెత్తనం చెలాయించాలనుకునే అమెరికా కూడ దిగి వచ్చింది. స్నేహ హస్తం చాచింది.

దేశ సమగ్రతను, ఆయా ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వికసిత భారత్ వైపుగా అడుగు వేయాలి. రాబోయే బడ్జెట్‌లు కూడ దీనికనుగుణంగా రూపొందించుకోవాలి. దీర్ఘకాలిక దృక్పథంలో ప్రభుత్వం సమర్థవంతంగా ఆచరిస్తూ వెడితే అభివృద్ధి చెందిన భారతదేశంలో తర తరాలు జీవించగలుగుతాయని ఆశిద్దాం. ఆచరణకు సహకరిద్దాం! ★

ముఖ చిత్రకథనం

# మన నూతన సంవత్సరం ఉగాది



- డా॥ అన్నదానం వేం.సుబ్రహ్మణ్యం

అనంతమైనది కాలచక్రం. కాలగమనంలో ఎన్నో యాగాది పర్వదినాలు వస్తుంటాయి. వెడుతుంటాయి. ఇది సహజం. ఇప్పుడు విశ్వావసు నామ సం॥రానికి వీడ్కోలు చెప్పాము. శ్రీపరాభవ నామ సం॥రానికి స్వాగతం పలుకుతాము. వీడ్కోలు చెప్పడమంటే దానిని వదిలేయ మనిగాని, మరచి పొమ్మనిగాని అర్థం కాదు. అలా మరచిపోతే అది కృతఘ్నుత అవుతుంది. గతంలోని విలువైన అనుభవాలను మనసులోకి తీసుకుంటూ చెడు విషయాలను వదిలిపెడుతూ ముందుకు వెడుతుండాలి. గత కాలమనే గురువు మనకు తీపి చేదు రెండు రకాల అనుభవాలను బోధించింది. ఆ రెండింటి నుంచి అనేక విషయాలను గ్రహించి ముందుకు పయనించాలి. “గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్” అలాగే “మంచి గతమున కొంచెమేనోయ్” అనే విషయాలను సమీక్ష చేసుకుంటూ అశావాదంతో ముందుకు సాగడమే జీవితం. ఈ రెండింటి మధ్య చేసే ప్రయత్నమే వర్తమానం. గతం మంచి స్ఫూర్తిని పొందినట్లే యేమైనా పొరపాట్లు జరిగి ఉంటే అది పునరావృతం కాకుండా కూడ జాగ్రత్త పడటం ముఖ్యము. ఆచరణను విశ్లేషించుకుంటూ ఉండాలి. లోపాలోపాలు గుర్తించి సరిదిద్దుకుంటూ ఉండాలి. వీడ్కోలు-స్వాగతంలకు అర్థమిదే. అయితే ఈ స్వాగతానికి కూడ సంవత్సరం తరువాత వీడ్కోలు చెప్పామని కూడ గుర్తుంచుకోవాలి.

కాలం భగవత్స్వరూపం. విష్ణు సహస్రనామ స్తోత్రంలో “భూత భవ్య భవత్ప్రభు:” అని కాలాన్ని పరమాత్మ స్వరూపంగానే చెప్పింది. ఈ కాలంలోని దైవ గుణాన్ని మనం గుర్తించి ఉపాసించి అనుకూలంగా మలచుకునే మార్గం మన ధర్మంలో ఉంది. సంకల్పం, ప్రయత్నముంటే కాలం కలిసి వస్తుంది. అందుకే కాలాన్ని కూడ ఉపాసించాలి. దైవంగా భావించాలి. కాలము ప్రతికూలము కాకుండా సానుకూల సత్ఫలితాలను కలిగించాలని కాంక్షిస్తూ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలకాలి.

ప్రపంచంలో అన్ని దేశాల వారికి కాలగణన ఉంది. అయితే మన కాలగణన మనది. మన కాలగణనలోని విశిష్ఠతకు మనం గర్వపడాలి. మన దేశంలో వైవిధ్యం గోచరిస్తున్నా సనాతన సంస్కృతి ఒక్కటే. ప్రధానంగా బార్హస్పత్యమాన, సౌరమాన, చాంద్రమానాలు మనదేశంలో వాడుకలో ఉన్నాయి. చంద్రుడు వివిధ నక్షత్రాలలో సంచరించేదాన్ని బట్టి చాంద్రమానం ఏర్పడింది. తెలుగు, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతీయులు యీ చాంద్రమానాన్ని పాటిస్తుంటారు. ఉగం అంటే నక్షత్ర గమనం అని అర్థం. అనగా సంవత్సర కాలాన్ని ఉగం అని దానిలో మొట్టమొదటి రోజును ‘ఆది’ అని యీ రెంటినీ కలిపి ఉగాది అని వ్యవహరిస్తుంటారు. అలాగే యుగం అంటే జంట అని అర్థం. కాలంలో దక్షిణాయణం, ఉత్తరాయణం అని రెండు అయనాలు. ఇదే యుగం. వాటిలో మొదటి రోజును యుగ+ఆది=యుగాది అని అంటారు. చాంద్రమానం ప్రకారం చైత్రంలో ప్రారంభమై ఫాల్గుణతో ముగిసే సం॥రానికి చైత్ర శుద్ధ పాడ్యమి ఆది. కాబట్టి మన ఉగాది చైత్రశుద్ధ పాడ్యమి. ఇప్పుడే వసంత ఋతువు ప్రారంభమవుతుంది. చెట్లు చిగిర్చి, పూలు పూస్తుంటాయి. అంతకు ముందుండే ఫాల్గుణంలో శిశిర ఋతువు ఉంటుంది. చెట్ల ఆకులు రాలతాయి. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడని పురాణాలు చెప్తున్నాయి. ప్రకృతి లక్షణంతో కూడ సమన్వయమవుతుంది.

ఆరు ఋతువుల చక్రం సంపూర్ణంగా పూర్తయిన కాలాన్ని సంవత్సరంగా పరిగణిస్తాం. ప్రభవాది 60 సం॥రాలుంటాయి. ఇప్పుడు శ్రీపరాభవ నామ సంవత్సరం వచ్చింది. అలాగే చాంద్రమానంలోని నక్షత్రాలను బట్టి చైత్రము, వైశాఖము వంటి 12 మాసాలుగ పరిగణిస్తాం.

కాలంలో సూర్యోదయాదులను బట్టి రోజును లెక్కించుకుంటాం. దానిని ఆధారం చేసుకునే పక్ష, మాస, ఆయన, సంవత్సరాలను గణించుకుంటున్నాం. ఖగోళ శాస్త్ర పరంగా కాల విభజన సౌకర్యం కోసం తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములని పంచ అంగములుగా ఒక రోజును లెక్కించుకుంటున్నాం. ఈ పంచాంగమును నిత్యము స్మరించుకోవడం వలన శుభం కలుగుతుందని పూరాణోక్తి. అందుకే భారతీయులు అనునిత్యం ప్రాత: కాలంలో పూజాది సంకల్పాలలో తిథి, వార, నక్షత్రములను స్మరించుకుంటారు. ఈ ఐదింటిని స్మరించుకున్నప్పటికీ శుభాలు కలుగుతాయని ఆర్యోక్తి. ఈ సత్క్రియే పంచాగ శ్రవణం అనవచ్చు. అందుకే సం॥రంలో ఒక్కసారి గుడిలో బ్రాహ్మణోత్తముల చేత తమ తమ సంవత్సర రాశి ఫలాన్ని తెలుసుకోవడం కోసం యుగాది నాడు పంచాంగ శ్రవణం చేయించుకోవడమనేది సంప్రదాయంగా వస్తున్నది. అందుకే ఉగాది పర్వదినాన బ్రాహ్మీ ముహూర్తంలో లేచి అభ్యంగన స్నానమాచరించి నూతన వస్త్రధారణ గావించుకొని దీపారాధన, ఇష్ట దేవతారాధన గావించి షడ్రుచులతో అనగా తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారంతో తయారు చేసిన వేప ప్రసాదాన్ని నివేదించి తరువాత ఆరగించాలని శాస్త్రం చెప్తోంది. ఈ ప్రసాద భక్షణము వలన

**శతాయుష్యం వజ్రదేహం దదాత్యర్థం సుఖానిచ ।**
**సర్వారిష్ట వినాశనం చ నింబకందళ భక్షణమ్॥**

అనగా శరీరము వజ్రము వలె తయారై నూరేళ్ళ ఆయుర్దాయం కలుగుతుందని సర్వసంపదలు కలిగి సమస్త అరిష్టాలు నాశనమవుతాయని కాబట్టి తప్పని సరిగా యీ నియమమును పాటించమని శాస్త్రం చెప్తోంది. పాటించడం కూడ సంప్రదాయంగా వస్తోంది. ఈ ప్రసాద భక్షణం వెనుక ఆరోగ్య రహస్యం ఇమిడి ఉంది. ఇదొక ముందస్తు వైద్యం (ప్రివెంటీవ్ మెడిసిన్)గ ఒక మహమ్మారి రోగానికి చికిత్స (వాక్సినేషన్)గ ఉపయోగపడుతుంది.

వేప పూవు పచ్చడిని ఉగాది నాడు తినడానికి ఒక చారిత్రక ఆధారాన్ని చూపిస్తుంటారు. శకులపై శాలివాహనులు విజయాన్ని సాధించడాన్ని పచ్చడిలోని తియ్యదనమునకు, యుద్ధంలో కలిగిన కష్టనష్టాలు చేదునకు, మిగిలిన శత్రువులు తమలో కలిసిపోవడంతో ఎదురైన మంచి చెడ్డలు పులుపునకు సంకేతంగా భావిస్తుంటారు. శకులపై విజయాన్ని సాధించిన శాలివాహనుడు ఉగాది రోజునే రాజ్యానికి వచ్చి పట్టాభిషిక్తుడైనాడు. యుధిష్ఠిరుడు, విక్రమాదిత్యుని వంటి చారిత్రక మహాపురుషులు ఉగాది నాడే రాజ్యానికి పట్టాభిషిక్తులై ఆదర్శమైన పరిపాలనను అందించారు. అందువల్లనే ఆ మహాపురుషుల పేర్లతో యుధిష్ఠిర, విక్రమార్క, శాలివాహన శకమని కాలగణన చేస్తూ యీ జాతిలో ధార్మిక భావనను, పౌరుష పరాక్రమాలను జాగృత పరుస్తుంటారు. సంఘే శక్తి: కలౌయుగే అని ఆర్యోక్తి. కలియుగంలో ధర్మరక్షణాశక్తి జాతి సంఘటనలో ఉంటుంది. హిందూ దేశంలో మహాపురుషులవతరించి జాతిని సంఘటిత పరుస్తూ సమాజాన్ని సంస్కరిస్తూ జాతిని రక్షించే యుగపురుషులనేకమంది ఉన్నారు. ఆ కోవకు చెందిన వారే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ స్థాపకులు డా॥కేశవ బలిరాం హెడ్గేవార్ కూడ యుగాది నాడే జన్మించి ఆధునిక భారత జాతిలో జవసత్వాలు నింపారు. దేశాన్ని వైభవ స్థితికి తీసుకు వెళ్ళడంలో యీ సంఘటనా కార్యమే కీలక పాత్ర పోషిస్తుంది.

ఉగాది నాడు పంచాంగ శ్రవణం అనూచానంగా వస్తున్న సంప్రదాయం.

**తిథేశ్చ శ్రియ మాప్నోతి, వారాదాయుష్య వర్ధనం ।**
**నక్షత్రాత్ధదతే పాపం, యోగాద్రోగ నివారణం ॥**
**కరణాత్కార్య సిద్ధిస్తు పంచాంగ ఫల మత్తమం।**
**కాల విత్కర్మ కృద్ధీమాన్ దేవతానుగ్రహం లభేత్ ॥**

అనగా పంచాంగ శ్రవణముచే తిథి వలన సంపద, వారము వలన ఆయుష్షు, నక్షత్రము వలన పాప హరణము, యోగము వలన రోగ నివారణము, కరణము వలన కార్యసిద్ధి, ఉత్తమ ఫలితము కలుగుతుంది. తగిన వారము తెలుసుకొని కర్మనాచరించు మానవులు దేవతానుగ్రహము పొందుదురు అని శాస్త్ర వచనం. కాబట్టి సాంప్రదాయక విలువలను సంరక్షించుకోవాలి. ఆచరించాలి. దాన ధర్మాలు, చలివేంద్రాల నిర్మాణాలు సత్ఫలితాలనిస్తాయి. వ్యాపారాలలో లెక్కలు వ్రాసుకోవడానికి నూతనంగా దస్త్రాలు (లెక్కలు వ్రాసే

(తరువాయి భాగం 7వ పుటలో...)

# పాఠశాలల్లో వందేమాతరం విధిగా పాడాలి

– తేజస్విని

వందేమాతర గేయ రచనకు 150 వసంతాలు పూర్తయినాయి. ఉత్సవాలు నడుస్తున్నాయన్న సంగతి నేడు దేశమంతా తెలుసు. కోట్లాది మంది 6 చరణాల గేయాన్ని గళమెత్తి పాడారు. భారత స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరిగా నిలిచింది. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించింది. జాతిలో జవసత్వాలు నింపిన గేయమది. దేశ స్వాతంత్ర్యానికి సాధనమైంది. వందేమాతరం ఈ దేశానికి ఆత్మ. జీవాత్మ పరమాత్మలో లీనం కావాలని కోరుకుంటాడు. అలాగే యీ జాతి గుండె చప్పుళ్ళలో వందేమాతరం వినపడితే చాలు యీ జాతి మృత్యుంజయ జాతి అవుతుంది.

జాతీయగీతం జనగణమన; జాతీయ గేయం వందేమాతరం యీ రెండింటికి సమాన హోదా ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ సమాన హోదా కల్పించాలని కోరతూ న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ ఢిల్లీ హైకోర్టులో ఇటీవల ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. కోర్టు నోటీసులకు స్పందిస్తూ కేంద్ర హోంశాఖ యిలా నిర్ణయం చేసింది. వాస్తవానికి స్వాతంత్ర్యానికి ముందు ఈ గేయం విషయంలో ముస్లింలు వివాదం సృష్టిస్తూ వచ్చారు. ఇప్పుడు దానికి తెరపడింది.

ప్రతి పాఠశాలలో తప్పని సరిగా జాతీయగేయం వందేమాతరం ఆలపించాలని కేంద్ర హోంశాఖా ఆదేశించింది. ఈ గేయం ఆలపించేటప్పుడు తప్పని సరిగా లేచి నిలబడాలి. అయితే సినిమాహాల్సులో, న్యూస్ రీల్సులో ఈ గేయం వినిపిస్తుంటే నిలబడాల్సిన అవసరం లేదని కూడ హోంశాఖ స్పష్టం చేసింది. జనగణమన పాడటానికి ముందు వందేమాతరం కూడ పాడాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ గేయంలో 6 చరణాలను పూర్తిగా పాడాలని గతంలో 1937లో నెహ్రూ హయాంలో ముస్లిం లీగు అభ్యంతరాల మేరకు వారిని సంతృప్తి పరచడానికి సెక్యులర్ అంశాలను సాకుగా చూపి నాలుగు చరణాలను తొలగించారు. అయితే ఇప్పుడీ ప్రభుత్వం వాటిని కూడ చేర్చి పాడాలని తేల్చి చెప్పింది. ఈ గేయం పాడటానికి 3 ని॥ల 10 సెకండ్ల సమయం పడుతుందని వెల్లడించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారిక కార్యక్రమాల్లో అంటే వేడుకలు, పౌర సన్మానాలు, రాష్ట్రపతి, గవర్నర్లు, సైనికాధికారులు, మంత్రులు పాల్గొనే కార్యక్రమాల్లో అవార్డుల ప్రదాన కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని దీనిని అతిక్రమిస్తే గరిష్ఠంగా మూడేళ్ళ జైలు శిక్ష విధించే అవకాశముందని చెప్పారు. ఈ సం॥ము ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరానికి జాతీయ గేయంగా గుర్తింపునిచ్చిందని దానిని ఆమోదించక పోతే డా॥అంబేద్కర్‌ను అవమానించడమేనని స్పష్టం చేశారు.

ఏది యేమైనప్పటికి 1875లో బంకించంద్ర ఛటర్జీ వ్రాసిన వందేమాతరం గేయం ఆనందమఠ్ నవలలో స్థానం సంపాదించుకొంది. భారత ప్రజల చప్పుడయింది. ఇప్పుడీ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం కారణంగా ప్రజల్లో చైతన్యం కలిగి యిలా మాతృభూమిని ప్రేమికులుగా, దేశభక్తులుగా మారే అవకాశముంది. శక్తిమంత సమాజంగా రూపు దిద్దుకొని దేశం ప్రగతి పథంలో నడవడానికి ఆధారమవుతుందని ఆశిద్దాం! ★

(6వ పుట తరువాయి భాగం ...)

పుస్తకాలు) ప్రారంభిస్తారు. ఈ పరాభవ నామ సంవత్సరము పరాభవాలను కలిగించకుండా తగిన జాగ్రత్తతో వ్యవహరించుకుంటూ శుభములు పొందుదురు గాక అని ఆశిద్దాం ! ★

**జీవితం అనేది గమ్యం కాదు... గమనం మాత్రమే...**
**ఎన్నిసార్లు ఓడినా గెలవడానికి అవకాశముంటుంది.**
**గమ్యం అనంతం... గమనం అనేకం ...**
**– మంచిమాట**

# పరీక్షలకు ఇలా సిద్ధం కండి

– తేజస్విని

**వి**ద్యాలయాల్లో పరీక్షల సీజన్ వచేచసినట్లే. అయితే కొందరు విద్యార్థుల్లో పరీక్షల భయం మొదలవుతుంటుంది. ఆందోళన చెందుతుంటారు. ఒత్తిడికి గురవుతుంటారు. వాస్తవానికి వీటన్నిటినీ దూరం చేసుకుంటే పరీక్షల్లో విజయం ఖాయమే. వీటిని దూరం చేసుకోవడం పెద్ద కష్టమేమి కాదు. చాల సులభం కూడ. ఇలా కొన్ని పద్ధతులను పాటించి చూడండి.

ఇప్పటికే మీరు సంవత్సరంలో కొన్ని పరీక్షలు రాసి ఉంటారు. దాని దృష్ట్యా చదువు కొని కూడ ఉంటారు. ముందుగా ఈ విషయాన్ని గుర్తు చేసుకోండి.

1. నేను పాఠాలు చదువుకొన్నాను. ఆ విషయ పరిజ్ఞానం నాకుంది కదా! కాబట్టి భయపడక్కర లేదు. ఇక కొత్తవి ఒకటి రెండు అధ్యాయాలే కదా నేర్చుకోవలసింది అని సకారాత్మకంగా ఆలోచించండి.

2. చదువు కోవడం కోసం రోజు మొత్తంలో కొన్ని గంటల సమయం (6 నుండి 8 గం॥లు) కేటాయించండి. వరుసగా అన్ని గంటల పాటు కూర్చొని చదవకండి. అంచెలంచెలుగా సమయాన్ని కేటాయించి చదువుకోండి.

3. గంట లేదా గంటన్నర సేపు చదివిన తరువాత పది నిమిషాలు విరామం తీసుకోండి. ఆ సమయంలో మంచి నీళ్ళు తాగడమో, అమ్మ నాన్నలతో, లేదా ఇంట్లో వాళ్ళతో మాట్లాడడమో చేయండి. అంతేగాని టి.వి., సెల్‌ఫోన్ లాంటివి చూడకండి. విరామం ఇచ్చి చదవడం వల్ల గ్రహణ శక్తి పెరుగుతుంది. నిరాఘటంగా చదవడం వల్ల తలకెక్కేది తక్కువే ఉంటుంది.

4. నిద్ర తగ్గించి ఎక్కువ సమయం చదవాలని ఆలోచించకండి. కనీసం 6 గం॥ల గాఢ నిద్ర అవసరం. అప్పుడే మెదడు చురుకుగా ఉంటుంది. చదువుకున్నది గుర్తుంటుంది. అవకాశముంటే మధ్యాహ్నం ఒక అరగంట నిద్రపోతే మంచిదే.

5. పరీక్షల సీజననేసరికి ఆటలు, రన్నింగ్ వంటివన్నీ ఆపేస్తుంటారు. వాటిని కొనసాగించండి. శరీర వ్యాయామం ఆరోగ్యాన్ని కాపాడుటయే గాదు మంచి నిద్రకవకాశమిస్తుంది. విశ్రాంతి తగురీతిలో లభిస్తుంది. ఆ సమయంలోనే మిత్రులతో కలిసి చదువుకు సంబంధించిన అనేక విషయాలు మాట్లాడు కుంటూ ఉండవచ్చు.

6. పరీక్షల సమయంలో మితాహారం మంచిది. జంక్‌ఫుడ్ వంటివి తీసుకోకుండా ఉండటం మంచిది. మిక్కిలి తీపి పదార్థాలు కూడ ఎక్కువగా తినరాదు. పండ్లు, పాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పోషకాహారం తీసుకోవచ్చు. పాలు, గుడ్లు కూడ మంచిదే.

7. కేవలం నోట్సు ప్రశ్నలు సమాధానాలు చదవడం మాత్రమే గాకుండా టెక్స్ట్ పుస్తకం చదవడం మంచిది. దానివల్ల సంపూర్ణ అవగాహన పెరుగుతుంది. సులభంగా సమాధానాలు రాయగలుగుతారు.

8. రెండు సం॥రాల నుండి ఎనిమిది సం॥రాల వరకు గల మాదిరి ప్రశ్న పత్రాలకు సమాధానాలు రాలయగలిగేలా తయారు కావాలి. అప్పుడే పరీక్షకిచ్చే సమయంలోనే పూర్తి చేయగలిగేలా అభ్యాసం చేసుకోవాలి.

9. సులభంగా వచ్చేది ముందు నేర్చుకోవాలి. నేనింత చదువుకున్నాను నాకింత సబ్జెక్ట్ వచ్చింది అని ఆత్మ విశ్వాసంతో ఉండాలి. మిగిలిన యీ కొంచెం ఇప్పుడు నేర్చుకుంటాను అని సానుకూల దృక్పథంతో ఉంటుండాలి. అప్పుడు భయం కాని, ఆందోళన కాని, ఒత్తిడి కాని ఉండదు.

10. తెల్లవారు ఝామున మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. చదివేది సులభంగా వంటబడుతుంది. కాబట్టి అలా చదువుకొనే సమాయాన్ని యెంచుకోండి.

11. పరీక్షలు మన విషయ పరిజ్ఞానాన్ని కొలిచే ఒక సాధనం మాత్రమే. అనుకూలించక పోతే నిరాశా, నిస్పృహలకు లోను కాకూడదు. మళ్ళీ ప్రయత్నించి విజయాన్ని పొందవచ్చు. లోపాలను సరిదిద్దుకోవచ్చు. సాధనమున పనులు సమకూరు ధరలోన అని గదా పెద్దల మాట. ★

పద్యం-పరమార్థం

# రుక్మిణీ కల్యాణం చదవండి!

ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి



**ఓ** తండ్రి తన ఎదిగిన కూతురుకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నాడు. ఆ సంబంధాలేవి కుదరడం లేదు. తన చిన్నతనంలో గురువులు ఎవరికో చెబుతున్న ఒక విషయం గుర్తుకు వచ్చింది.

"పెళ్ళి కావల్సిన అమ్మాయిలు రుక్మిణీ కల్యాణం చదవాలి. ?అలా చదివిన వారికందరికి పెళ్ళిళ్లు కుదురుతాయి". ఆ తండ్రి కూడా తన కూతురుకీ విషయం చెప్పడమే కాకుండా, తాను చిన్నప్పుడే చదువుకొన్న భక్తకవి పోతన భాగవతంలోని రుక్మిణీ కల్యాణం తెచ్చి ఇది రోజూ పారాయణంలాగా చదువమ్మా అని ఇచ్చాడు.

ఆ అమ్మాయి "**ఖగనాథుండు అమరేంద్రుగెలిచి... అనే పద్యం దగ్గరి నుండి, వినుము విదర్భ దేశమునీ ..., పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు చేయుచు ..., శ్రీయుతమూర్తి ...., లోపలి సౌధంబులోన... , రచ్చలు క్రంతలు ... , లగ్నం బెల్లి ... , ఘనుడా భూసురుడు ..., మెచ్చె భవద్గుణోన్నతి .... , నమ్మితి నామనంబున ...., మాసరివాడవా ... , నిన్నునీశ్వరు ..., ధ్రువకీర్తిన్ హరి పెండ్డియాడె ... , సరసిజనిభహస్తా ... ,** " వంటి 112 పద్యాలను ఆ అమ్మాయి రోజూ కొన్నాళ్ళు చదివింది.... ఇంకా చదువుతూనే ఉంది; అంతే! తండ్రి ప్రయత్నంతో పెండ్లి కుదిరింది. పెండ్లి ఇరువైపులా సమ్మతితో చక్కగా జరిగింది.

అలా ... అలా .... రుక్మిణీ కల్యాణం చదివితే మన కళ్యాణం జరుగుతుందనే విశ్వాసం ఏర్పడింది. ఆ విశ్వాసం బలంగా ఏర్పడి ఆ మాట నానుడిగా (సామెతగా) ప్రచారమయింది. లక్ష్మీదేవి అవతారమైన రుక్మిణీ దేవి కల్యాణాలు చేసింది. బొమ్మలకు; అది కూడా పేర్వేర బొమ్మల పెండ్లిండు చేసింది. ఆ పద్యం ఎంత బాగుందో చూడండి.

**సీ॥ పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు**
**నబలలతోడ వియ్యంబు లందు**
**గుజ్జన గూళ్ళను కొమరొప్ప వండించి**
**చెలులకు బెట్టించు చెలువు మెఱసి**
**రమణీయమంది రారామ దేశంబుల**
**పువ్వుదీశలకును బ్రోదివెట్టు**
**సదమల మణిమయ సౌధభాసంబుల**
**లీలతో భర్మడోలికల నూగు"**

**తే॥ "బాలికల తోడ చెలరేగి బంతులాడు**
**శారికాకీర పంక్తికి చదువు చెప్పు**
**బర్హిసంఘంబులకు మురిపములు గఱపు**
**మద మరాళంబులకు జూపు మందగతులు."**

(దశమ స్కంధము, పద్యం:1690)

విదర్భను పరిపాలించే భీష్మక మహారాజు పుత్రిక రుక్మిణీదేవి. రుక్మి, రుక్మరథ, రుక్మబాహు, రుక్మకాశ, రుక్మనేత్ర అనే పుత్రుల తర్వాత జన్మించిన రుక్మిణిని అల్లారు ముద్దుగా తల్లిదండ్రులు పెంచారు. ఆమె చిన్నతనంలో అన్ని విద్యలతో పాటు అందరితో కలిసి ఆడి-పాడుతూ ఉండే సమభావన అనే చదువు కూడా నేర్చింది. అలా ఆడిపాడుతూ ఉన్న స్థితే ఈ పద్యంలో వర్ణింపబడింది.

బొమ్మలకు పేర్లు పెట్టి పెండ్లిండ్లు చేస్తూ, తన స్నేహితురాళ్లతో వియ్యాలు (సంబంధాలు) కొనసాగిస్తుంది. పప్పు-బియ్యం- బెల్లం గిన్నెల్లో పోసి ముఖ్యంగా గురుగుల్లో పోసి వంట చేస్తుంది. ఆ పరమాన్నాన్ని తన స్నేహితురాళ్లకు పెడుతుంది. సుందరమైన మందిరోద్యానాలలో ఉన్న పూలతీగెల చెట్లకు ఎరువువేసి నీరు పోసి అవి వికసించేట్లుగా చేస్తుంది. స్వచ్ఛమైన మణిమయ భవనాలతో ఉన్న బంగారు టుయ్యాలల్లో చెలులతో కలిసి ఊయలలూగుతుంది. బాలికలతో అంటే తన ఈడు పిల్లలతో స్వేచ్ఛగా చెండాటలాడుతుంది. గోరువంకలను చిలుకలనూ చేరదీసి

వాటికి పాఠాలు చెబుతుంది. నెమళ్ల గుంపులకు మురిపెంగా నాట్యాలు నేర్పుతుంది. మదించిన రాజ హంసలకు నడకలు నేర్పుతుంది.

ఓ పది పన్నెండేళ్ళ బాలికగా ఉన్న రుక్మిణి గురించి, ఆమె ఆటపాటల గురించి మహాకవి- భక్తకవి - సహజ పాండిత్య పరిశోభితుడైన పోతన్నగారు వర్ణించిన తీరు ఇది.

బొమ్మ పెళ్ళిళ్లు చేస్తూ అందరితో-తన చెలులతో బంధుభావన మెలగడం అనేది ఒక రాజ పుత్రిక చేస్తున్నది. ఇది అందరితో సమభావనతో ఉండాలనే సందేశమిస్తున్నది. ధనం-అధికారం-రాజరికం ఉన్నా చెలికత్తెలను తనతో సమానంగా చూడడమనేది ఇక్కడ మనం గుర్తించాలి.

గుజ్జెనగూళ్లు, చెమ్మచెక్క, వాన గుంతలు, బారకట్టి మొదలైన ఆటలు బాలికలకే ప్రత్యేకమైనవి. పెళ్ళిళ్లో వచ్చిన వారికి ఆతిథ్యాలిస్తారు. కాని బొమ్మ పెళ్ళిళ్ల వంటి ఉత్తుత్తి ఆటల్లో కూడా గురుగుల్లో (చిన్న మట్టి పాత్రల్లో) వంట చేసి తినిపించడం ప్రేమకు-ఆత్మీయతకూ - అనురాగానికి గుర్తు. ఈ చర్యల వల్ల ఏర్పడ్డ బంధుత్వభావన కలకాలం నిలుస్తుంది.

ఉద్యానవనాలనబడే ఆ పూల తోటల్లో ఔషధీ గుణాలుండే మొక్కలూ - చెట్లూ ఉంటాయి. ఈ చర్య పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తున్నది. తమ తమ ఇండ్లల్లో, పెరటిలోని చెట్లకున్న పెద్ద కొమ్మల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో ఉయ్యాలలు కట్టి ఊగడం ఉత్సాహాన్నిచ్చే క్రియగా - ఆటగా కొనసాగించే వారు. దాని వల్ల ఆరోగ్యం రక్షించుకొనే అవకాశం ఏర్పడుతుంది. ఈ సందేశాన్నే రుక్మిణి ఈ చర్య మనకందిస్తున్నది.

ఇక తన తోటి బాలికలతో చెలరేగి చెండాటలాడడం, చిలకా గోరువంకలకు పదాలు - పద్యాలు - పాటాలు చెప్పడం, నెమళ్ళకే నాట్యాలు నేర్పడం, మదించిన హంసలకు నడిచి మరీ నడకలు నేర్పడం బాలికగా ఉన్న రుక్మిణి ఎదుగుదలనూ, మర్యాదా మన్ననలను, ప్రకృతిపై జీవ కోటిపై ఉన్న ప్రేమను తెలియజేసే విషయాలు.

అచ్చమైన తెలుగు పదాలతో, రమణీయమైన సంస్కృత పదాలతో కూర్పుచేసిన ఈ పద్యం లాంటి పద్యాలు ఒక పోతన మాత్రమే వ్రాయగలరు. అందుకే ఆయన కొందరికి తెలుగు ఇష్టమని, మరికొందరికి సంస్కృతమే ఇష్టమనీ, ఇంకొందరికి ఈ రెండూ ఇష్టమేనని, నేను వీళ్ళందరినీ మెప్పిస్తూ భాగవతాన్ని రచిస్తానని ఆ గ్రంథం పీఠికలోనే చెప్పుకున్నారు. పైగా నేనిది వ్రాయడం లేదు అంతా ఆ రామభద్రుడే వ్రాస్తున్నాడని కూడా అన్నారు.

అందుకే కరుణశ్రీ గారు - "ముద్దులుగార భాగవతమున్ రచియించుచు పంచదారలో అద్దితి వేమొ ఘంటము మహాకవి శేఖర మధ్యమధ్య ....". అని ప్రశంసిస్తారు. మరి ఇలాంటి మంచి పద్యాలను మన పిల్లలకు మనమూ నేర్పిద్దాం! తద్వారా తెలుగు భాషనూ - భారతీయ సంస్కృతినీ రక్షిద్దాం !! ★



**విద్యా భారతి- ఆంధ్ర ప్రదేశ్** వారి ఆధ్వర్యంలో 18 విద్యా సంస్థలు పనిచేస్తున్నవి, 2026 ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం జరిగిన ఈ కార్యశాలలో 16 సంస్థలు వారు పాల్గొన్నారు. సంస్థల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులతో పాటు కార్యాలయ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. 64 మందికి గాను 41 మంది పాల్గొని ప్రశాసనిక విషయములు, అకౌంట్స్, ఆడిట్ రిపోర్ట్స్ మీద చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యశాలను RSS ప్రాంత కార్యవాహ శ్రీ వేణుగోపాల్ నాయుడు గారు జ్యోతి ప్రజ్వలన చేసే ప్రారంభించారు. విద్యా భారతి ఆంధ్ర ప్రదేశ్ ప్రాంత కార్యదర్శి శ్రీ జిగురు ప్రతాప సింహ శాస్త్రి గారు ప్రస్తావిక భాషణ చేశారు. తదనంతరం 5 సమూహాలుగా కూర్చొని ప్రశాసనిక విషయములు, అకౌంట్స్ పరిశీలన చేయడం జరిగింది. ఆర్.యస్.యస్. ప్రాంత ప్రచారక్ శ్రీ చాగంటి విజయ ఆదిత్య గారు సమారోప్ భాషణ చేశారు. ★

# మహిళలలో వున్న సప్తశక్తుల జాగృతం కోసమే సప్తశక్తి సంగం: జస్టిస్ మాధవీ దేవి



- అన్నావజ్జల శ్రీనాథరావు

మహిళలలో అంతర్లీనంగా వున్న సప్తశక్తులను జాగృతం చేయడానికి సప్తశక్తి సంగం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవీ దేవి అన్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా మహిళలను జాగృతం చేయడానికి సప్తశక్తి సంగమాలు జరగడం ముదావహం అని అన్నారు. మహిళలలో అలాంటి శక్తులను జాగృతం చేయడం శ్రీ సరస్వతీ శిశు మందిరాల ద్వారానే సాధ్యమని అన్నారు. ప్రతి మహిళ కూడా తనలో వున్న ఏడు శక్తులను జాగృతం చేయాలని, వాటి గురించి ఆలోచించాలని సూచించారు. నారాయణ గూడ కేశవ మెమోరియల్ పటేల్ హాలులో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ మాధవీ దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ శక్తిగా మారడానికి వారంతటవారే ప్రయత్నం సాగించాలని, బాహ్య సౌందర్యంతో పాటు అంతస్సౌందర్యం కూడా ముఖ్యమేనన్నారు. మనల్ని మనం ఉత్తములుగా మలుచుకోవడానికి భారతీయ సంస్కృతి, భారతీయ కుటుంబం ఉపకరిస్తుందని, కుటుంబంలో పెద్దల ద్వారా అది మరింత వికసిస్తుందని తెలిపారు. కుటుంబం మొత్తం ఆరోగ్యంగా, క్షేమంగా వుండాలంటే అది మహిళల చేతిలోనే వుందని, ఇంట్లోని వంటశాలే ఆరోగ్య శాల అని గుర్తుచేశారు.

దేశం అంటే మట్టి కాదని, మనుషులని తెలిపారు. పౌరులు ఎంత అద్భుతంగా మసులుకుంటే, దేశ ప్రతిష్ఠత అంత పెరుగుతుందన్నారు. వందేమాతరం గేయం ప్రారంభమై 150 సంవత్సరాలు గడిచాయని, ఆ గేయం ఎందరికో స్ఫూర్తి నింపిందన్నారు. దీనికి సంబంధించిన ఉత్సవాలు దేశం చేసుకుంటోందని, కానీ.. ఆ సమయంలో మన పూర్వీకులు ఎంత ఇబ్బందిపడ్డారు?, ఎంత ఉద్యమాలు చేశారో ఒక్కసారి మననం చేసుకోవాలని సూచించారు. అలాగే స్వాతంత్ర్యం కోసం కూడా మన పూర్వీకులు చాలా కష్టపడ్డారని, వాటిని కూడా ఈ తరం అర్థం చేసుకోవాలని సూచించారు.

నేటి ఆధునిక కాలంలో పురుషులు, స్త్రీలూ ఉద్యోగం చేయాల్సిన పరిస్థితులు వచ్చాయని, అయితే.. ఉద్యోగం మాత్రమే సర్వస్వం కాదని, సమాజం, కుటుంబం కూడా ముఖ్యమేనని ఉద్బోధించారు.

దేశ జనాభాలో సగం మంది మహిళలే అని, వారంతా సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని, ఏం పని చేసినా దేశం కోసం పనిచేసేలా వుండాలని పిలుపునిచ్చారు. అలాగే కుటుంబంలోని సభ్యులందరూ దేశం కోసం, సమాజం కోసం పని చేసేలా వాతావరణం రావడంలో మహిళలదే కీలక పాత్ర అని నొక్కి చెప్పారు.

పురుషులు, స్త్రీలు ఇద్దరూ చైతన్యవంతులుగా తయారవ్వాలని, ఒకేలా ఆలోచించాలని, అప్పుడే సమాజం సజావుగా సాగుతుందని అన్నారు. సమాజంలో మహిళలకు పుష్కలమైన అవకాశాలు వున్నాయని, స్వతంత్రంగా ఆలోచించి, సరైన నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

మహిళలు ఏ రంగంలో ఎదిగినా, ఆ రంగం అద్భుతంగా వికసిస్తుందని, ఆ రంగంపై తమదైన ముద్ర వేస్తారని, అంతటి శక్తిమంతులు మహిళలని కొనియాడారు. అత్యద్భుతమైన భారతావని కోసం మహిళలు తమవంతు

బాధ్యత పోషించాలన్నారు.

తాను కూడా సరస్వతీ శిశు మందిర్ పూర్వ విద్యార్థినేనని అన్నారు. విద్యాపీఠం నిర్వహిస్తున్న సప్తశక్తి సంగం ద్వారా ఎంతో మంది మహిళల్లో చైతన్యం వచ్చిందని,మంచి భారతీయ మహిళలుగా రూపొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

ఇక ముఖ్య వక్తగా రాష్ట్రీయ సేవికా సమితి ప్రాంత కార్యవాహిక శ్రీపాద రాధ మాట్లాడుతూ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవ దర్శనాన్ని మహిళా శక్తికి అనుసంధానిస్తూ మాట్లాడారు. విద్యాపీఠం రాష్ట్ర వ్యాప్తంగా సప్తశక్తి సంగమాలు నిర్వహించి, చరిత్ర సృష్టించారని కొనియాడారు. వ్యక్తి నిర్మాణం, సుఖం కలగాలంటే భారతీయ చింతన ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. వ్యక్తికి నిజమైన సుఖం ధర్మం ఆధారంగానే సిద్ధిస్తుందని దీనదయాళ్ ఉపాధ్యాయ సూచించారని అన్నారు. తల్లి పిల్లలకు మొదట కుటుంబాన్ని, ఆ తర్వాత సమాజాన్ని, ఆ తర్వాత ప్రకృతిని, చివరన దైవాన్ని పరిచయం చేస్తుందని, ఏకాత్మ మానవ దర్శనం కూడా అదేనన్నారు. అందరిలోనూ ఈశ్వరుడ్ని దర్శించేది భారత ధర్మమని, ఏకరూపత లేకున్నా.. సమాజంలో ఏకత్వం వుందన్నారు. శరీరం, మనసు, బుద్ధి, ఆత్మ కలిస్తేనే వ్యక్తి అని దీనదయాళ్ ప్రతిపాదించారని అన్నారు. వ్యక్తికి ప్రాణశక్తి వున్నట్లే దేశానికి కూడా ప్రాణశక్తి వుంటుందని అదే సంస్కృతి అని, భారత్ ప్రాణశక్తి వసుధైవ కుటుంబం అని అన్నారు.ఏకాత్మ అన్న ప్రాణశక్తిని అందరూ ఉపాసన చేయాలని, పరమేష్ఠితో కలిస్తేనే జీవునికి పరిపూర్ణత్వమని దీనదయాళ్ ప్రతిపాదించారని అన్నారు.

నా కుటుంబం కోసం నేనెందుకు జీవించాలి? అన్న ప్రశ్న పాశ్చాత్య ధోరణి అని, కానీ భారతీయ సంస్కృతిలో అలా వుండదని, కుటుంబం అన్న సంస్కృతితో పెనవేసుకుపోతామని వివరించారు. పాశ్చాత్య ధోరణిలో వ్యక్తి వేరు, కుటుంబం వేరు అన్న ధోరణి ప్రబలిపోయిందని, దీని ద్వారా కుటుంబం బాధ్యత వ్యక్తికి వుండదు, వ్యక్తి బాధ్యత కుటుంబానికి వుండకుండా పోతోందన్నారు. నేటి ఆధునిక సమాజం అదే గొప్పది అన్న భ్రమలో బతికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాశ్చాత్య ధోరణి అని, కానీ.. ఇదే ఆధునికత అన్న దాంట్లో కొట్టుకుపోతున్నామన్నారు. ఇది అనర్ధదాయకమని, దీని ఫలితంగా వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్నాయని, అసలు పరమేష్ఠికి చేరే ప్రసక్తే లేకుండా పోతోందని వివరించారు.

పాశ్చాత్య ధోరణిలో వ్యక్తి దగ్గరే వికాసం ఆగిపోతోందని, కుటుంబం గురించి కూడా ఆలోచించరన్నారు. పిల్లల బాగోగులు చూసుకోకుండా, వికాసాన్ని మరిచిపోయి, తల్లిదండ్రులే జీవనం సాగిస్తుంటారన్నారు. కుటుంబానికి, వ్యక్తికి వుండే సంబంధం పూర్తిగా తెగిపోయిందన్నారు. దీంతో సమాజంతో, ప్రకతితో, పరమేష్ఠితో సంబంధాలు తెంచుకునే ధోరణి పాశ్చాత్య ధోరణి అని తెలిపారు.

కానీ భారతీయ సంస్కృతిలో వ్యక్తి,, కుటుంబం, సమాజం, ప్రకృతి, పరమేష్ఠి.. ఇలా ఒకదానితో ఒకటి పెనవేసుకుపోతాయని తెలిపారు. వ్యక్తి అంటే భౌతిక రూపమే కాదు, మనస్సు బాగుండాలి, బుద్ధి బాగుండాలి, బుద్ధి బాగుంటే సరిపోదు, ఆత్మ సౌందర్యం పెంపొందించుకోవడానికి పనిచేయాలని, అదే ఏకాత్మ మానవ దర్శనం అని వివరించారు. ఆత్మ సౌందర్యం అర్థం కావాలంటే శరీరం దాటి, బుద్ధి దాటి, మనస్సు దాటి, ఆత్మ వరకు వెళ్లే వివేచన కలగాలని, పాశ్చాత్య ధోరణిలో ఇంత దూరం ప్రయాణించడం వుండదన్నారు.

భారతీయ సంస్కృతిలో మనిషి సుఖ జీవి, భౌతిక జీవి మాత్రమే కాదని, సంస్కృతి, కళలు, సాహిత్యం, ఆధ్యాత్మిక చింతన వుంటుందని, ఆ దిశగా వ్యక్తి ప్రయాణం చేస్తారన్న విషయాన్ని దీనదయాళ్ ఏకాత్మ మానవ దర్శనం ద్వారా వివరించారని తెలిపారు. ఆత్మ శక్తినే “చిత్” అని దీనదయాళ్ ప్రతిపాదించారని, చిత్ అంటే ప్రాణశక్తి అని, ఇది తన పనుల ద్వారా ప్రకటితం అవుతుందన్నారు. ప్రతి దేశానికి కూడా ప్రాణ శక్తి, ఆత్మశక్తి వుంటుందని, అదే ఈ దేశపు ప్రాణశక్తి సంస్కృతి అని వివరించారు. 'ఈ చిత్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై వుందని సూచించారు.

ఇక విద్యాపీఠం ప్రాంత కార్యదర్శి అనఘా వేంకట లక్ష్మీ గారు విద్యాపీఠం సప్తశక్తి దంగం నివేదికను

సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,345 సప్తశక్తి సంగమాలు జరిగాయని, 30 వేల మందికి పైగా ఈ కార్యక్రమానికి మహిళలు వచ్చారన్నారు. కుటుంబానికి మహిళే ఆధారమని తెలిపారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రేరణతో అనేక సంస్థలు ప్రారంభమయ్యాయని, అందులో ఒకటి విద్యా భారతి అని తెలిపారు. దేశంలో విద్యా భారతి 12,118 పాఠశాలలు, జనజాతి క్షేత్రాలలో 10,000 ఉచిత పాఠశాలలు, పాఠశాలకు అనుబంధంగా వుండే 12,000 సంస్కార కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. విద్యా భారతిలో అంకిత భావంతో లక్షా యాభై నాలుగు వేల ఆచార్యులు, 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, అలాగే 45 లక్షల మంది పూర్వ విద్యార్థులు వివిధ దేశాలలో వున్నారని తెలిపారు.

విద్యా భారతికి అనుగుణంగా తెలంగాణాలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం నడుస్తోందని, దీని కింద 176 పాఠశాలలు, 153 సంస్కార కేంద్రాలు, జనజాతి క్షేత్రాలలో 70 ఏకోపాధ్యాయ పాఠశాలలు నడుస్తున్నాయని వివరించారు. అలాగే నాలుగు ఉచిత ఆవాస విద్యాలయాలు నడుపుతోందని తెలిపారు. అలాగే 2,400 మంది ఆచార్యులు, 45 వేలకు పైగా విద్యార్థులు వున్నారన్నారు. సుమారు 5 లక్షలకు పైగా పూర్వ విద్యార్థులు వున్నారని తెలిపారు.

సంఘ కార్య శతాబ్ది సందర్భంగా విద్యా భారతి "మాతృ సమ్మేళనాలు – సప్తశక్తి సంగం" నిర్వహించాలని తలపోసిందన్నారు. భారతీయ మహిళ కేవలం ఒక వ్యక్తి కాదని. సంపూర్ణ చైతన్యమని, సమాజానికి ప్రేరణ అని, కుటుంబానికి మూలాధారమని తెలిపారు. స్త్రీ కుటుంబ, సమాజ గౌరవాన్ని కాపాడే రక్షకురాలని పేర్కొన్నారు. బాలల సమగ్ర వికాసం కోసం తల్లుల పాత్ర స్పష్టం చేయడం కోసం, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళ కర్తవ్య భావనను జాగృతం చేయడం, మహిళల్లో ఆత్మాభిమానం పెంచడం కోసం, క్రియాశీలత పెంచి దేశ కల్యాణ కార్యాలలో పని చేయడం కోసం ప్రేరణనివ్వడం,వీటన్నింటికీ శిక్షణ కావాలని, శిక్షణ కుటుంబం నుంచే ప్రారంభం కావాలన్నారు. అయితే కుటుంబానికి కేంద్ర బిందువు తల్లి అని, అందుకే తల్లితోనే మాతృశక్తిని జాగృతం చేయాలని భావించి సప్తశక్తి సంగమాలు విద్యాపీఠం నిర్వహించిందని వివరించారు.

ఇక... ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దక్షిణ మధ్య క్షేత్ర బాలికా ప్రముఖ్ ధరణీ ప్రియ గారు మాట్లాడుతూ విద్యాపీఠం నిర్వహించిన సప్తశక్తి సంగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సప్తశక్తి సంగం వల్ల సమాజంలోని మహా శక్తి జాగృతమైందని, ఇందుకు నిదర్శనమే సమారోప్ కార్యక్రమం అని అన్నారు. దేశ వ్యాప్తంగా 15 వేల సప్తశక్తి సంగం కార్యక్రమాలు నిర్వహించామని తలపెట్టామని, కానీ.. సమాజ సహకారంతో 30 వేలకు పైగానే కార్యక్రమాలు జరిగాయని ప్రకటించారు. అలాగే 75 లక్షల మంది మహిళల్ని కాలపాలని నిర్ణయించామని, ఇప్పటికే 35 లక్షలకు పైగా మహిళలు ఇందులో పాల్గొన్నారన్నారు. మహిళలకు అనేక బాధ్యతలున్నా.. ఈ కార్యక్రమానికి సమయం ఇచ్చి, జయప్రదం చేశారని అభినందించారు.సంఘ కార్య శతాబ్దిలో ఇంత పెద్ద స్థాయిలో మహిళా శక్తి జాగృతం అవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రాబోయే సంవత్సరానికి విద్యా భారతికి అమృత మహోత్సవం జరగబోతోందని, దీనికి అందరి సహాయ సహకారాలు కావాలని ఆమె ఆకాంక్షించారు. ★



## నెల్లూరు లో సప్త శక్తి సంగం

జి.వి.ఆర్.ఆర్. జూనియర్ కళాశాల మరియు జనహిత వాత్సల్య సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ విద్యా వికాస స్కూల్ ప్రాంగణంలో జరిగింది. సభాధ్యక్షులుగా యం.శ్రీదేవి, అసిస్టెంట్ హెడ్మాస్టర్ విద్యా వికాస స్కూల్. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి, ముప్పేరాల ఇందిర మరియు ముఖ్య వక్తగా నల్లూరు సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. ★

# స్ఫూర్తి

## ఫారం : 4 (రూలు :10)

| | | |
|---|---|---|
| 1. ప్రచురణ స్థలము | : | ఇ.నెం.6-3-597/ఎ/7,<br>వెంకటరమణనగర్, ఖైరతాబాద్<br>హైదరాబాద్ - 500 004 |
| 2. ప్రచురణ కాలము | : | మాస పత్రిక |
| 3. ప్రచురణ కర్త పేరు | : | పసర్తి మల్లయ్య<br>శ్రీ సరస్వతీ విద్యాపీఠము(రి) |
| 4. భారతీయుడా?కాదా? | : | భారతీయుడు |
| 5. చిరునామా | : | ఇ.నె.6-3-597/ఎ/7,<br>వెంకటరమణనగర్, ఖైరతాబాద్<br>హైదరాబాద్ - 500 004 |
| 6. పబ్లిషర్ భారతీయుడా? కాదా? | : | భారతీయుడు |
| చిరునామా | : | పై ప్రకారం |
| 7. సంపాదకుడు భారతీయుడా? కాదా? | : | భారతీయుడు |
| 8. పత్రిక యాజమాన్యము | : | శ్రీ సరస్వతీ విద్యాపీఠం(రి) |

**ప్రచురణ కర్తనైన నేను పైన తెలిపిన విషయాలన్నీ**

**నిజమని, తెలియజేస్తున్నాను**

పసర్తి మల్లయ్య

శ్రీ సరస్వతీ విద్యాపీఠం(రి)

విజ్ఞానం

# లిపిడ్ ప్రొఫైల్ అంటే ఏమిటి?



✍ ఉపద్రష్ట లక్ష్మణసూరి

ఒక ప్రముఖ వైద్యుడు లిపిడ్ ప్రొఫైల్‌ను ఎంతో అందంగా వివరించారు. దాన్ని అర్థమయ్యేలా చెప్పేందుకు ఒక చక్కని కథను పంచుకున్నారు.

- ♣ మన శరీరాన్ని ఒక చిన్న పట్టణంగా ఊహించుకోండి.
- ♣ ఈ పట్టణంలో అతి పెద్ద అల్లరి చేసే వ్యక్తి కొలెస్ట్రాల్.
- ♣ అతనికి కొంతమంది సహచరులు కూడా ఉన్నారు. అతని ప్రధాన సహచరుడు ట్రైగ్లిసరైడ్.
- ♣ వీళ్ల పని ఏమిటంటే....... వీధుల్లో తిరుగుతూ గందరగోళం సృష్టించడం, రోడ్లను బ్లాక్ చేయడం.
- ♣ ఈ పట్టణానికి కేంద్ర భాగం-గుండె (Heart).
- ♣ అన్ని రోడ్లు గుండె వైపే వెళ్తాయి.
- ♣ ఈ అల్లరి మూకలు పెరిగితే ఏమవుతుందో ఊహించవచ్చు.
- ♣ వీరు గుండె పనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తారు.
- ♣ కానీ మన శరీర పట్టణంలో ఒక పోలీస్ బలగం ఉంది – HDL (మంచి కొలెస్ట్రాల్).
- ♣ ఈ మంచి పోలీస్ అల్లరి చేసే వారిని పట్టుకుని జైలులో ( కాలేయం Liver ) వేస్తాడు.
- ♣ ఆ తర్వాత కాలేయం వారిని శరీరం నుంచి బయటకు పంపుతుంది మన డ్రైనేజ్ సిస్టమ్ ద్వారా.
- ♣ కానీ ఒక చెడు పోలీస్ కూడా ఉన్నాడు – LDL (చెడు కొలెస్ట్రాల్).
- ♣ ఈ LDL ఏమి చేస్తాడంటే ....
- ♣ జైలులో ఉన్న నేరస్తులను బయటకు తీసి మళ్లీ వీధుల్లో వదిలేస్తాడు.
- ♣ మంచి పోలీస్ అయిన HDL తగ్గిపోతే, మొత్తం పట్టణం గందరగోళంగా మారుతుంది.
- ♣ అలాంటి పట్టణంలో ఎవరు జీవించాలని కోరుకుంటారు?
- ♣ ఈ నేరస్తుల సంఖ్య తగ్గించి, మంచి పోలీసుల సంఖ్య పెంచాలనుకుంటున్నారా?
- ♣ నడక ప్రారంభించండి (Walking)!
- ♣ మీరు వేసే ప్రతి అడుగుతో –HDL పెరుగుతుంది.
- ♣ కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లు, LDL తగ్గుతాయి.
- ♣ మీ శరీరం (పట్టణం) మళ్లీ ఆరోగ్యంగా మారుతుంది.
- ♣ మీ గుండె-పట్టణ- కేంద్రం-ఈ నేరస్తుల వల్ల వచ్చే హార్ట్ బ్లాక్ నుంచి రక్షణ పొందుతుంది.
- ♣ గుండె ఆరోగ్యంగా ఉంటే, మీరు కూడా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి అవకాశం దొరికినప్పుడల్లా నడక మొదలు పెట్టండి!
- ♣ ఆరోగ్యంగా ఉండండి. మంచి ఆరోగ్యం మీకు కలగాలని ఆకాంక్షిస్తున్నాం.
- ♣ ఈ వ్యాసం HDL (మంచి కొలెస్ట్రాల్) పెంచి, LDL (చెడు కొలెస్ట్రాల్) తగ్గించే ఉత్తమ మార్గం నడక అని చెబుతుంది.
- ♣ ప్రతి అడుగు HDL ను పెంచుతుంది.
- ♣ కాబట్టి ముందుకు సాగండి .... కదులుతూనే ఉండండి.
- ♣ ఇవి తగ్గించండి.
- ♣ 1. ఉప్పు
- ♣ 2. చక్కెర
- ♣ 3. మైదా (వైట్ రిఫైన్డ్ ఫ్లోర్)
- ♣ 4. పాలు మరియు పాల ఉత్పత్తులు
- ♣ 5. ప్రాసెస్డ్ ఆహారాలు
- ♣ ఇవి ప్రతిరోజూ తినండి:
- ♣ 1. కూరగాయలు
- ♣ 2. పప్పులు
- ♣ 3. బీన్స్
- ♣ 4. గింజలు (నట్స్)

♣ 5. చల్లగా పిండిన నూనెలు (Cold Pressed Oils)

♣ 6. పండ్లు

♣ మర్చిపోవడానికి ప్రయత్నించాల్సిన మూడు విషయాలు:

♣ 1. మీ వయస్సు

♣ 2. మీ గతం

♣ 3. మీ లోపాలు

♣ స్వీకరించాల్సిన నాలుగు ముఖ్యమైన విషయాలు:

♣ 1. కుటుంబం

♣ 2. స్నేహితులు

♣ 3. సానుకూల ఆలోచనలు

♣ 4. శుభ్రంగా, ఆహ్వానించేలా ఉండే ఇల్లు

♣ అలవాటు చేసుకోవాల్సిన మూడు ప్రాథమిక విషయాలు:

♣ 1. ఎప్పుడూ నవ్వుతూ ఉండండి

♣ 2. మీ సామర్థ్యానికి తగినంత శారీరక వ్యాయామం చేయండి.

♣ 3. బరువును పరిశీలించి నియంత్రించండి

♣ స్వీకరించాల్సిన ఆరు ముఖ్యమైన జీవన అలవాట్లు:

♣ 1. దాహం వేసే వరకు నీరు తాగకుండా ఉండకండి

♣ 2. అలసిపోయే వరకు విశ్రాంతి తీసుకోకుండా ఉండకండి.

♣ 3. అనారోగ్యం వచ్చే వరకు వైద్య పరీక్షలను వాయిదా వేయకండి.

♣ 4. అద్భుతాల కోసం ఎదురు చూడకండి దేవునిపై నమ్మకం ఉంచండి

♣ 5. మీ మీద మీకు నమ్మకం ఎప్పుడూ కోల్పోవద్దు.

♣ 6. సానుకూలంగా ఉండండి. మంచి రేపటి మీద ఆశ ఉంచండి.

♣ మీకు 40-80 సంవత్సరాల వయస్సులో ఉన్న స్నేహితులు ఉంటే, తప్పకుండా ఈ సందేశాన్ని వారికి పంపండి.

♣ ఇది వారి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది .

♣ **శ్లో॥ యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు।**

♣ **యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దు:ఖహా॥**

భావము:- మితమైన ఆహారం, నడత, కర్మలను ఆచరించుట యందూ, పరిమితమైన నిద్ర, మెలకువల యందునూ తగిన విధంగా ప్రవర్తించువానికి దు:ఖములను పోగొట్టు యోగసిద్ధి లభిస్తుంది.

---



**గుజిరిగల్లి:-** శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి - బైంసా పాఠశాలకు శ్రీమతి & శ్రీ డోంగ్సర్ వార్ మాధవి శ్రీధర్ గారు ప్రముఖ వ్యాపారస్తులు వారి తాత శ్రీ డి. బుచ్చన్న గారి జ్ఞాపకార్థం అదనపు తరగతిగదుల నిర్మాణం నిమిత్తం 1లక్ష రూపాయలు విరాళంగా విభాగ్ కార్యదర్శి శ్రీ సరుకుండ దామోదర్ ,జిల్లా కార్యదర్శి శ్రీ పురస్తు గోపాల్ కిషన్ గార్లకు అందజేశారు. ★

---



**బజార్‌హత్నూర్ :-** శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల బజార్‌హత్నూర్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ చిత్తరంజన్ బిరన్వార్ గారు 5 desktop కంప్యూటర్స్‌ను విరాళముగా అందజేశారు. ★

# శిశుమందిర్ పాఠశాలలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రాంత కార్యాలయము



అమరచింత



ఆసిఫాబాద్



బాదేపల్లి



చాగలమర్రి



ధూల్‌పేట

దుండిగల్



## శిశుమందిరాలలో వసంత పంచమి వేడుకలు


ఆళ్ళగడ్డ


బజర్‌హత్నూర్


బుధవార్‌పేట


కాచిగూడ


కల్వకుర్తి


కళ్యాణదుర్గం


కామారెడ్డి


కంది


కార్వాన్


కె.డి.ఆర్.నగర్


నల్గొండ


నారాయణఖేడ్

# శిశుమందిరాలలో వసంత పంచమి వేడుకలు



పటాన్‌చెరువు



రామాయంపేట



సదాశివపేట



సంగారెడ్డి(ఉ)



శంషాబాద్



తడ్కపల్లి



తిరుపతి




విజయనగరం

# ఆంధ్రప్రదేశ్ సప్తశక్తి సంగం సమారోప్

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సప్తశక్తి సంగమ్ ముగింపు కార్యక్రమం విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన విద్యా భారతి అఖిల భారతీయ సప్తశక్తి సంగమ్ టోలి సభ్యురాలు మరియు సప్తశక్తి సంగమ్ దక్షిణ క్షేత్ర మరియు దక్షిణ మధ్య క్షేత్ర సంయోజిక్ డాక్టర్ భండారు ధరణి ప్రియ సంయోజక ప్రస్తావన గావించారు . దేశం మొత్తంలో 25 వేల మాతృ సమ్మేళనాల్లో 30 లక్షల మంది మాతృమూర్తులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రాంతంలో 280 కార్యక్రమాలలో 28,000 వేల మాతృమూర్తులు పాల్గొన్నారు అని వివరించారు . కుటుంబ ప్రబోదన్, పర్యావరణ సంరక్షణ తో పాటు మహిళలు చేయవలసిన యోగ దానం గురించి వక్తలు సందేశాలు ఇచ్చారు. మహిళ తనలోని సప్తశక్తులను జాగృత పరుచుకొని దేశానికి ఎలా సేవ చేయాలో వివరించారు.



గౌరవ అతిథిగా పాల్గొన్న క్రాలేటి వెంకట భాను మాట్లాడుతూ మహిళలు కుటుంబాన్ని పటిష్టం చేసుకోవాలని తెలిపారు ప్రధాన వక్త డాక్టర్ టీ రాధాబాయి (రిటైర్డ్ ప్రిన్సిపల్, టీజేపిఎస్ కళాశాల) ప్రసంగిస్తూ ... భారతీయ సంస్కృతిలో వ్యక్తి తనను తాను నిర్మాణం చేసికొని... తనతో పాటుగా సమాజం, దేశం, విశ్వం, సృష్టిని సమన్వయించు కుంటారని, ఇందులో మహిళల పాత్ర కీలకం అని వివరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన భాగ్యలక్ష్మి భారత దేశ ఉన్నతిలో మహిళలు సాధించిన విజయాలు, వారి నుండి మనం గ్రహించవలసిన విషయాలను తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంత సంయోజక్ లు అంజలి ప్రసాద్, ఉమా దేవి కార్యక్రమాన్ని యోజనా బద్ధంగా నిర్వహించారు. సుమారు 850 మంది మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ◆

## శిశుమందిర్ పాఠశాలలలో వివిధ కార్యక్రమాల చిత్రమాలిక



బడంగ్‌పేట-వసంత పంచమి



న్యూశాయంపేట-వసంత పంచమి



బాన్సువాడ-రథసప్తమి



కళ్యాణదుర్గం-రథసప్తమి




తద్కపల్లి ఆవాసం-రథసప్తమి

# శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు




కె.శ్రీకాంత్–6వ తరగతి–గట్టుప్పల్



చల్లా రిష్విత–6వ తరగతి–బుధవార్‌పేట



ఆర్యన్–1వ తరగతి–జవహర్‌నగర్
గోదావరిఖని



విష్ణు–7వ తరగతి–నాదర్‌గుల్



బి.అక్షర –7వ తరగతి – మాదన్నపేట



ధర్మతేజ రెడ్డి –9వ తరగతి–కర్నూల్

జి.కె.

# లోక జ్ఞానము - ౨౦౮



✍ అయాచితుల లక్ష్మణరావు

## ఫిబ్రవరి 2026, "స్ఫూర్తి" ఆధారంగా

1. వార్ అఫ్ వరల్డ్స్ అనే నవల ఎవరు వ్రాశారు?
2. మారేడుపత్రి తో తృప్తి పడే దైవం ఎవరు?
3. కోయదొర మేడరాజు మేనల్లుడు ఎవరు?

### ధర్మం - సంస్కృతి

4. జగద్గురు శంకరాచార్యులు ఎక్కడ జన్మించారు?
5. పంచాక్షరి మంత్రమేది?
6. దేవేంద్రుని వాహనం ఏది?

### గణిత - వైజ్ఞానిక అంశములు

7. దశాబ్దం అంటే ఎన్ని సంవత్సరాలు ?
8. చతుర్భుజ అంతర కోణాల మొత్తం ఎన్ని డిగ్రీలు ?
9. సౌరకుటుంబంలో అత్యంత వేడిగా ఉండే గ్రహం ఏది?

### సామాజిక శాస్త్రాలు

10. భారతదేశంలో వైశాల్యంలో అతి చిన్న రాష్ట్రం ఏది?
11. రాజస్థాన్ లో ఉన్న ఎడారి పేరు ఏమి ?
12. ప్రాణహిత నది ఏ నదికి ఉపనది?

### సమకాలీన అంశాలు

13. అతి దీర్ఘకాలం కేంద్ర ఆర్థికమంత్రిగా పని చేసినది ఎవరు?
14. బంగ్లాదేశ్ లో ఫిబ్రవరి 2026 లో జరిగిన ఎన్నికల్లో గెలిచిన పార్టీ ఏది?
15. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో భారత దేశం ఎన్నవ స్థానం లో ఉంది?

## లోక జ్ఞానము -207 సమాధానములు

1. సంక్రాంతి
2. నవంబరు 15 (1875)
3. 10. విభూతి యోగం
4. రావణుని
5. ద్రుపదమహారాజు
6. శంకరాచార్యులు
7. 206 ఎముకలు
8. ది మ్యాన్ హు నోస్ ఇన్ఫినిటీ
9. 2
10. ద్వీపకల్పము
11. 1949 నవంబరు 26
12. 82 1/20 తూర్పు రేఖాంశము.
13. గుజరాత్
14. గోవా
15. అవతార్

## 139 జతపరచుము సమాధానాలు

| | | |
|---|---|---|
| 1 | త. | తెనాలి రామకృష్ణ కవి |
| 2 | ప. | ధూర్జటి |
| 3 | క. | కంచెర్ల గోపన్న |
| 4 | చ. | కాళిదాసు |
| 5 | ట. | దండి |

## 140- జతపరచుము

| | | |
|---|---|---|
| 1. గురుదేవ్ | (   ) | క. సుభాస్ చంద్ర బోస్ |
| 2. లోకమాన్య | (   ) | చ. మాధవ సదాశివ గోల్వాల్కర్ |
| 3. రాజాజీ | (   ) | ట. రవీంద్రనాథ్ ఠాగూర్ |
| 4. గురూజీ | (   ) | త. రాజగోపాల చారి |
| 5. నేతాజీ | (   ) | ప. బాలగంగాధర తిలక్ |

విద్యార్థులు గానీ,

ఆచార్యులు గానీ మీ సమాధానాలను వ్రాసి స్ఫూర్తి విభాగానికి తపాల / కొరియర్ ద్వారా పంపగలరు.

(లేదా)

sphoortissvp@gmail.com కి మెయిల్ ద్వారా పంపగలరు.

పోషకుల పేజీ

# ఎందుకు కుటుంబ వ్యవస్థ ఛిద్రమవుతున్నది!



✍ - లింగం సుధాకర్ రెడ్డి

**భా**రతదేశ కుటుంబ వ్యవస్థ గురించి విదేశాల్లో గొప్పగా చెప్పు కొంటుంటారు. మన వివాహ వ్యవస్థ మీద గౌరవంతో దాని గురించి తెలుసుకోవడానికి ప్రపంచంలో ఎంతో మంది ఆసక్తి చూపిస్తుంటారు. వారిలో కొందరు మన పద్ధతులను పాటించడానికి ముందు కొస్తుంటారు.

* 2023లో దేశ వ్యాప్తంగా పద్నాలుగు వందల హత్యలకు అక్రమ సంబంధాలే కారణం. కుటుంబ కలహాల్లో మరో మూడు వేల మంది కడతేరి పోయారు. ఇవన్నీ, మన కుటుంబ బంధాలు పతనమవుతున్న తీరుకు అద్దంపట్టేవే ! తాము అడిగినదానికి కాదు అంటున్నారనో, లేదా డబ్బు, ఆస్తుల కోసమో కన్నవారినే కడతేరుస్తున్నారు. తల్లిదండ్రులు-పిల్లల మధ్య అనుబంధాలు ఇలా సన్నగిల్లిపోతున్న కొద్దీ సామాజిక అశాంతి ప్రబలిపోతుంది. అది అంతిమంగా దేశాభివృద్ధిని దిగమింగేస్తుంది!

* తల్లిదండ్రులు తప్పని సరిగా ప్రతిరోజూ తమ పిల్లలకు కొంత సమయం కేటాయించి మంచి చెడులు తెలియజెప్పాలి. అన్నింటికన్నా ప్రధానంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు కుటుంబ విలువలను పరిచయం చేయాలి.

ఈ వ్యాసం వ్రాస్తున్న రోజు పత్రికలో ఒకే పేజీలో మూడు వార్తలు చదివాను. నల్లగొండ జిల్లాకు చెందిన ఒక మహిళ తన ప్రియుడికి అడ్డు వస్తున్నారనే నెపంతో ప్రియుడి భార్యను, ఆమె ఒడిలో ఉన్న ఆరు నెలల పసికందును పెట్రోలు పోసి నిప్పంటించి హత మార్చింది. రెండవది హైదరాబాదులో నివసిస్తూ మాదాపూర్‌లోని ఐటి కంపెనీలో **'టీం'** లీడర్‌గా పనిచేస్తున్న ఒక మహిళ ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న తన కూతురుని, ఇంటర్ మొదటి సంవత్సరము చదువుతున్న తన కుమారుడిని వారుంటున్న హాస్టల్ వద్దకు వెళ్లి, తమ బంధువు చనిపోయారని చెప్పి తన కారులో కూర్చుండబెట్టుకుని, చెర్లపల్లి రైల్వేస్టేషన్‌కు రాత్రి 11 గం॥ల ప్రాంతంలో వెళ్ళి, పార్కింగ్‌లో కారు వదలి, తమ ఇద్దరి పిల్లలతో వేగంగా వస్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా నిలిచి, ఇద్దరు పిల్లల్ని గట్టిగా హత్తుకుని రైలు క్రిందపడి ప్రాణాలు వదిలారు. "నేను జీవించలేను, జీవితం చాలా భారంగా ఉంది, బతకాలని ప్రయత్నించినా బతకలేక పోతున్నాను. జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటున్నాం. పిల్లల్ని వదిలి వెళ్లలేక నాతో పాటు తీసుకెడుతున్నా. మా చావుకు ఎవరూ కారణం కాదు. అమ్మా! నన్ను క్షమించు అంటూ సూసైడ్ నోటు కారులో పెట్టింది. మూడవది కరింనగర్‌లో హోటల్ నడుపుకుంటున్న వ్యక్తి తన ముగ్గురు కుమారుల్లో పెద్దవాడికి వివాహం అయింది. విడిగా ఉంటున్నాడు. రెండవ వాడి వివాహ సంబంధాలు ఎంత వెతికినా దొరకడం లేదు. ఈ ప్రయత్నంలో హోటల్ వదిలి స్వంత గ్రామమైన సిరిసిల్లకు వచ్చి సంబంధాలు వెతికాడు. వాడికి ఎంతకూ కుదరకపోతే మూడవ వాడికి వెతకడం ప్రారంభించాడు. అతనికీ దొరకడం లేదు. ఈ పేరుతో, ఇంట్లో పలుమార్లు గొడవలు-భార్య హాస్పిటల్‌కు వెళ్లగా ఇంట్లో 96 సం॥ల వయస్సులో ఉన్న తన తల్లిని, రెండవ కుమారుడిని తలలపై బాది, హత్యచేసి చివరకు తాను ఉరివేసుకుని చనిపోయాడు. ఇలాంటివే రోజు ఏదోరకమైన వార్తలు చదువుతుంటే ఎందుకు ఇలా మన కుటుంబ వ్యవస్థ ఛిద్రమైపోతున్నదనిపిస్తున్నది.

సింహాసనం ఎక్కాల్సిన రోజు, సింహాసనం కాదు అరణ్యవాసం వెళ్లమంటే, భార్య సీతమ్మను వెంటబెట్టుకుని శ్రీరామచంద్రుడు 14 సంవత్సరాలు వనవాసానికి వెళ్లాడు

కదా! తనకేమి సంబంధం లేకున్న లక్ష్మణుడు వీరి సేవ చేయడానికి వెంట వెళ్లాడు కదా! వీరికి బ్రతుకు భారమనిపించలేదే! రాజుగా తనపైనున్న మచ్చను తుడిచివేయడానికి శ్రీరామ చంద్రుడు నిండు గర్భిణి సీతమ్మ తల్లిని అడవిలో వాల్మీకి ఆశ్రమంకు సమీపంలో వదిలి వస్తే, ఆ తర్వాత తనకు కల్గిన ఇద్దరు కుమారులు కుశలవులను ప్రయోజకులను చేసిన సమయంలో తన బ్రతుకు భారమనుకోక పోగా తన బాధ్యతను విస్మరించలేదే! శాప గ్రస్తుడైన భర్త పాండు రాజు భార్య కుంతి, భర్త వెంట అడవికి వెళ్లి–అక్కడే శాపంలో ప్రాణాలు వదిలిన భర్త, తోటి రాణి మాద్రిల తర్వాత తన బ్రతుకు భారమనుకోక కుంతి తన ఐదుగురు కుమారులు పాండవులను ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా అన్నింటినీ తట్టుకుని, వారిని ప్రయోజకులుగా చేసింది కదా!

ఇదే సమయంలో మన్నం వేణుబాబు గారు ఈనాడు పత్రికలో "బంధాలు పెళుసై ..... కుటుంబాలు ఛిద్రమై" అంటూ వ్రాసిన వ్యాసాన్ని చదివాక దానిలోని విషయాలు ఇందులో సందర్భోచితంగా జోడించాలనిపించి మీ ముందుంచుతున్నాను.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలకు కుటుంబమే పునాది. నవతరం తమ జీవితాలను ఉన్నతంగా, అర్థవంతంగా మలచుకోవడానికి ఎక్కువశాతం కుటుంబమే వెన్నుదన్నుగా ఉంటుంది. ఒడుదొడుకులను తట్టుకునే ఆత్మస్థైర్యాన్ని అలవరచి కష్టనష్టాల్లో అండగా నిలబడుతుంది. ధగధగలాడే సూర్యుణ్ణి ధూళిమేఘం కమ్మేసినట్లు, తరాలుగా సమాజ ప్రగతికి దారి దీపంగా నిలచిన మన కుటుంబ వ్యవస్థను నేడు రకరకాల సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. దాని వల్ల ఎక్కడ చూసినా అభద్రత, ఆవేదనలు జడలు విప్పుతున్నాయి!

ఉమ్మడి కుటుంబాలు ఇప్పుడు దాదాపుగా కనుమరుగయ్యాయి. పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలనే తాపత్రయంతో సంపాదనే ధ్యేయంగా తల్లిదండ్రులు ఉరుకులు పరుగుల జీవితాలకు అంకితమవుతున్నారు. తమను పట్టించుకునే వారెవరూ లేని ఒంటరితనంలో సెల్‌ఫోన్లలో మునిగిపోతూ కొందరు పిల్లలు తీవ్రమైన మానసిక సమస్యల్లో కూరుకుపోతున్నారు. ఇంట్లో దొరకని అనురాగాన్ని బయట వెతుక్కుంటూ మోసాలకు గురవుతున్నారు. మద్యం, జూదం లాంటి వాటికి అలవాటుపడి దారుణ నేరాలకు పాల్పడుతున్నారు. తాముఅడిగిన దానికి 'కాదు' అంటున్నారనో, లేదా డబ్బు ఆస్తుల కోసమో కన్నవారినే కడతేరుస్తున్నారు. తల్లిదండ్రులు–పిల్లలు మధ్య అనుబంధాలు ఇలా సన్నగిల్లిపోతున్న కొద్దీ సామాజిక అశాంతి ప్రబలిపోతుంది. అది అంతిమంగా దేశాభివృద్ధిని దిగమింగేస్తుంది!

నచ్చిన వ్యక్తితో తన వివాహాన్ని నిరాకరిస్తున్నారని అధిక మోతాదులో మత్తుమందు ఇచ్చి తల్లిదండ్రులను కడతేర్చిందో కూతురు. ఈ విషాద ఘటన తాజాగా వికారాబాద్ జిల్లాలో జరిగింది. మొన్నటికి మొన్న కర్ణాటకలోని విజయనగర జిల్లాలో మరో ప్రబుద్ధుడు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు, సోదరిని హతమార్చి ఇంట్లోనే పూడ్చి పెట్టేశాడు. జీవిత బీమా డబ్బుల కోసం తమిళనాడులోని తిరువళ్ళూరు జిల్లాలో ఇద్దరు సుపుత్రులు కన్న తండ్రిని పాముతో కాటేయించి కాటికి పంపారు. డబ్బు ఇవ్వలేదన్న కారణంతో వైఎస్సార్ కడప జిల్లాలో తల్లి పీకకోసి, ఆపై తాపీగా టీవీలో పాటలు వింటూ సేదతీరాడు ఓ కిరాతకుడు! తమకు నచ్చని వ్యక్తుల్ని ప్రేమిస్తున్నారనో, పెళ్ళిచేసుకున్నారనో బిడ్డల ఉసురు తీస్తున్న తల్లిదండ్రులూ ఎంతో మంది ఉన్నారు. ఈ వ్యాసం ముద్రణకు ముందే చాలా హృదయవిదారకమైన వార్త పేపర్లో చదివాను. మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి త్వరలో రాబోవు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నాడు. కాని ముగ్గురు సంతానం ఉంటే అక్కడి నియమాల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేయకూడదనే విషయాన్ని గమనించి 6 సం॥ల వయస్సున్న తన పెద్ద కుమార్తెను ద్విచక్రవాహనం పై ఎక్కించుకుని 60 కి.మీ. దూరం తీసుకవెళ్ళి కూతురు ఎంత ప్రాధేయపడుతున్నా వినకుండా నిర్దాక్షిణ్యంగా వేగంగా ప్రవహిస్తున్న కాలువలో విసిరివేసి కూతురు హత్యకు

(తరువాయి భాగం 30వ పుటలో...)

# పునాది అక్షరాస్యత



- కొత్తపల్లి ఉమ,
ప్రాంత శిశువాటిక ప్రముఖ్, తెలంగాణ

(గత సంచిక తరువాయి భాగం ...)

**16. నియమాలు మరియు విలువలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది.**

→ పెద్దలు తను ఆశయాలు, విలువలు, సామాజిక నియమాలను పిల్లలకు తెలియజేయడానికి భాషను ఉపయోగిస్తారు. చిన్న వయస్సులోనే భాషపై అవగాహన ఉండటం వల్ల నైతిక మరియు సామాజిక వికాసం మెరుగుపడుతుంది.

**17. పాఠశాల విద్యకు సిద్ధం చేస్తుంది.**

→ తరగతి గదిలో జరిగే అభ్యాసం ప్రధానంగా భాషపైనే ఆధారపడి ఉంటుంది- గురువులు మాటలను వినడం, సూచనలు చదవడం, స్నేహితులతో సంభాషించడం, ప్రారంభదశలో భాష బలంగా ఉంటే పాఠశాలకి మార్పు సులభమవుతుంది.

**18. జీవితాంతం ఉపయోగపడే సంభాషణ లాభం.**

→ చిన్న వయస్సులో నేర్చుకున్న భాషా నైపుణ్యాలు భవిష్యత్తులో ప్రజల ముందర మాట్లాడటం, రచన, నాయకత్వం, సహకార నైపుణ్యాలకు పునాదిగా మారుతాయి.

**సారాంశంగా**

→ పునాది సంవత్సరాలలో భాషా అభ్యాసం పిల్లలు ఎలా ఆలోచిస్తారు. ఎలా నేర్చుకుంటారు, ఇతరులతో ఎలా అనుసంధాన మవుతారు, పాఠశాలలో మరియు జీవితంలో ఎలా విజయవంతమవుతారో నిర్ణయిస్తుంది.

→ భాషా అభ్యాసం జననం నుంచే ప్రారంభం కావాలి. పిల్లలు మాట్లాడటంకంటే ముందే వినడం, గమనించడం జరుగుతుంది. పరస్పర చర్యల ద్వారా వారి మెదడు భాషను నేర్చుకుంటూనే ఉంటుంది.

→ **వయస్సు వారీగా భాషా అభ్యాసం- సరళమైన దృక్పథం**

**0-2 సంవత్సరాలు (శిశువు & చిన్నారి దశ)**

పిల్లలు గొంతుస్వరాలు, శబ్దాలు, భాష యొక్క లయలను వింటూ నేర్చుకుంటారు. బబులింగ్, హావభావాలు, మొదటి మాటలు ఈ దశలో కనిపిస్తాయి.

**2-3 సంవత్సరాలు**

→ పద సంపద వేగంగా పెరుగుతుంది. పిల్లలు చిన్న వాక్యాలు రూపొందించడం మొదలుపెడతారు మరియు సరళమైన సూచనలను అర్థం చేసుకుంటారు.

**3-6 సంవత్సరాలు (ప్రీ-స్కూల్/ పునాది దశ)**

→ భాషా అభివృద్ధికి ఇది అత్యంత కీలక దశ. వ్యాకరణం, కథనాలు, సంభాషణ నైపుణ్యాలు, ప్రాథమిక అక్షరాస్యత (శబ్దాలు, అక్షరాలు, అర్థం) ఈ దశలో అభివృద్ధి చెందుతాయి.

→ చిన్న వయస్సులో ప్రారంభిస్తే అభ్యాసం మరింత సహజంగా, శ్రమ లేకుండా జరుగుతుంది- ప్రత్యేకంగా ఉచ్చారణ మరియు అర్థగ్రహణంలో...

**ప్రశ్న: పునాది దశలో భాషా అభ్యాసాన్ని ఎలా ప్రోత్సహించాలి?**

→ ఈ దశలో భాషా అభ్యాసం సహజంగా, ఆటలతో, అర్థవంతంగా ఉండాలి.

→ ఔపచారికంగా లేదా బలవంతంగా కాకూడదు.

**1. నిరంతరం మరియు అర్థవంతంగా మాట్లాడండి.**

→ రోజువారీ పనులను వివరిస్తూ మాట్లాడండి. (ఉదా: **"ఇప్పుడు మనం చేతులు కడుగుతున్నాం"**)

→ స్పష్టమైన, సంపన్నమైన, సరైన భాషను ఉపయోగించండి.

→ **'బేబీ టాక్'** నివారించి, సరళమైన కానీ నిజమైన పదాలను వాడండి.

**2. వినండి మరియు స్పందించండి.**

→ పిల్లలు మాట్లాడేందుకు ప్రోత్సహించండి.

→ వారి మాటలు స్పష్టంగా లేకపోయినా ఓర్పుతో స్పందించండి.

→ పిల్లల వాక్యాలను విస్తరించండి.

→ (పిల్ల: **"బంతి"** పెద్దవారు: **"అవును, ఎర్ర బంతి"**)

**3. ప్రతిరోజూ బిగ్గరగా చదవండి.**

→ బొమ్మలున్న పుస్తకాలతో ప్రారంభించండి.

→ బొమ్మల గురించి ప్రశ్నలు అడగండి.

→ ఇష్టమైన కథలను మళ్లీ మళ్లీ చదవండి ఇది పద సంపద మరియు అర్థ గ్రహణాన్ని పెంపొందిస్తుంది.

**4. పాటలు, లయలు మరియు కథలను ఉపయోగించండి.**

→ లయలు శబ్ద అవగాహనను మరియు జ్ఞాపకశక్తిని పెంచుతాయి.

→ పాటలతో చేసే చర్యలు అర్థం చేసుకోవడాన్ని మెరుగుపరుస్తాయి.

→ కథ చెప్పడం ఊహాశక్తిని మరియు వాక్య నిర్మాణాన్ని అభివృద్ధి చేస్తుంది.

**5. ఆటల ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహించండి.**

→ నటన, ఆటలు, పాత్రాభినయం, ఆటలు సహజ సంభాషణను ప్రోత్సహిస్తాయి.

→ సహచరులతో పరస్పర చర్యల ద్వారా పిల్లలు భాషను నేర్చుకుంటారు.

**6. ముందుగా ఇంటి భాషను ఉపయోగించండి.**

→ ఇంటి భాషలో బలమైన నైపుణ్యాలు ఉంటే తరువాత ఇతర భాషలు నేర్చుకోవడం సులభమవుతుంది.

→ తొందరపడి అనువాదం చేయడం లేదా భాషలను కలపడం నివారించండి.

**7. భాషతో నిండిన వాతావరణాన్ని సృష్టించండి.**

→ వస్తువులకు పేర్లు పెట్టి చూపించండి.

→ పుస్తకాలు, చిత్రాలను ప్రదర్శించండి.

→ కేవలం స్క్రీన్ టైమ్ కాకుండా సంభాషణకు అవకాశాలు ఇవ్వండి.

**8. బహుభాషా అభ్యాసానికి సహజ మద్దతు ఇవ్వండి.**

→ ఒకటి కంటే ఎక్కువ భాషలు ఉంటే పరిచయం క్రమబద్ధంగా ఉండేలా చూడండి.

→ ఒక వ్యక్తి – ఒక భాష విధానం సహాయకరంగా ఉంటుంది.

**9. ఓర్పుతో మరియు సానుకూలంగా ఉండండి.**

→ కఠినంగా తప్పులు సరిదిద్దకండి.

→ సంపూర్ణతకంటే ప్రయత్నాన్ని మరియు సంభాషణను ప్రోత్సహించండి.

**ముగింపు**


→ భాషా అభ్యాసం జననం నుంచే ప్రారంభమవ్వాలి. అది పరస్పర చర్యలు, ఆటలు, వినడం మరియు ప్రేమ ద్వారా పెంపొందించాలి.

→ పునాది సంవత్సరాలు విద్యా ఒత్తిడి కోసం కాదు– బలమైన మూలాలను నిర్మించేందుకు. ★

**"ప్రతి ఒక్కరిలో దైవం ఉంటాడు. కాబట్టి, ప్రతి ఒక్కరినీ ప్రేమించాలి, గౌరవించాలి"**

**– రామకృష్ణ పరమహంస**

# మహా సమ్మేళనం - మహా స్ఫూర్తిదాయకం



– సి. రాజారెడ్డి,
దక్షిణమధ్య క్షేత్ర సహసంయోజక్, పూర్వ విద్యార్థి పరిషత్

విద్యాభారతి, పూర్వ విద్యార్థి పరిషత్, అఖిల భారతీయ సమావేశాలు 10,11 జనవరి 2026 తేదీలలో, స్వామి నారాయణ ముఖ్య కేంద్రం, మోహినిపురి, పూరి జగన్నాథ్ ఒడిస్సాలో నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశాలకు 33 ప్రాంతాల మరియు 11 క్షేత్రాల పూర్వవిద్యార్థి పరిషత్ బాధ్యులైన సంయోజకులు, సహ సంయోజకులు మొత్తంగా 77 సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశాలకు తెలంగాణా ప్రాంతం నుండి దక్షిణ మధ్య క్షేత్ర సంయోజక్ శ్రీరెడ్డిగారి హరిస్మరణ్ రెడ్డి , దక్షిణ మధ్య క్షేత్ర మరియు తెలంగాణ ప్రాంత సహ సంయోజక్ శ్రీ సి.రాజారెడ్డి , తెలంగాణ ప్రాంత సంయోజక్ శ్రీ బొద్దు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో పూర్వ విద్యార్థి పరిషత్ పోర్టల్ ఆవిష్కరించడం జరిగింది. ఆ పోర్టల్ లో ఆధునీకరించిన మరికొన్ని కొత్త సౌలభ్యాలు, సౌకర్యాలు జోడిస్తూ సురక్షితమైన సాంకేతిక పరిజ్ఞానంతో  నిర్మాణమైన పోర్టల్ ను పూర్వ విద్యార్థులకు అందుబాటులోకి తెస్తూ, విద్యాభారతి అఖిల భారతీయ సంఘటన మంత్రి  మాన్యశ్రీ గోవింద్ గారు, విద్యాభారతి అఖిల భారతీయ ఉపాధ్యక్షులు మాన్యశ్రీ రాజేంద్ర ప్రసాద్ కేతన్ గారు, పూర్వఛాత్ర పరిషత్ ప్రభారి మరియు ఉత్తర క్షేత్ర సంఘటన మంత్రి మాన్యశ్రీ విజయ్ నడ్డ గారు పోర్టల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ పోర్టల్ లో ఇప్పటివరకు 10,60,755 పూర్వ విద్యార్థులు వారి సంపూర్ణ వివరాలతో రిజిస్టర్ చేసుకోవడం జరిగింది.

భారతదేశ వ్యాప్తంగా విద్యాభారతి అనుబంధంగా నిర్వహించబడుతున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలు, 90 లక్షల విద్యార్థులను సమాజానికి అందించడంలో కృతకృత్యులయ్యాయని అనతి కాలంలోనే వారందరినీ కూడా విద్యాభారతి, పూర్వ విద్యార్థి పరిషత్ పోర్టల్ లో భాగస్వామ్యులను చేయుటకు వివిధ ప్రాంతాల బాధ్యులు ఈ సమావేశాల సందర్భంగా సంకల్పించారు.

33 ప్రాంతాల పూర్వ విద్యార్థి పరిషత్ సంయోజకులు వారి ప్రాంతాల నివేదికలను సమర్పిస్తూ, 29 డిసెంబర్ 2019 లో తెలంగాణా ప్రాంతంలో 23,813 పూర్వ విద్యార్థుల సంఖ్యతో జరిగిన ప్రాంత స్థాయి సమ్మేళనం విశేషమైనదిగా అభివర్ణిస్తూ, ఆ సమ్మేళనంలో పరమ పూజనీయ సరసంఘ్ చాలక్ మోహన్ భాగవత్ గారి సందేశం స్ఫూర్తిదాయకమై తమ ప్రాంతాలలో పూర్వ విద్యార్థి పరిషత్ బలోపేతం కావడానికి మరియు శిశుమందిర్ పాఠశాలల వేదికగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠశాలల పురోగతికై నిమగ్నులవడానికి కారకమైందని ప్రకటించడం ఆనందదాయకం.

ఆ సమ్మేళనంలో పరమపూజనీయ సరసంఘ్ చాలక్ మాననీయ మోహన జీ భాగవత్ గారిచే, హైదరాబాద్ శారదాధామం ప్రాంగణంలో శంకుస్థాపన గావించబడిన శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్ (CBSE) సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా, NEP 2020 నియమావళితో సకల సదుపాయాలు సౌకర్యాలు త్వరితగతిన పూర్తిచేయడం, నేడు అత్యధిక విద్యార్థుల సంఖ్యతో నిర్వహించడం విశేషం.

ఆ తరువాతి కాలంలో హైదరాబాద్ నాదర్‌గుల్

ప్రాంతంలో విద్యాభారతి విజ్ఞాన కేంద్రం పేరుతో మరొక CBSE పాఠశాలను నిర్మించి లోకార్పణం గావించడమే కాకుండా ఆ పాఠశాలను అత్యధిక విద్యార్థుల సంఖ్యతో నిర్వహించుకోవడం జరుగుతుంది.

ఆ దిశలో రాష్ట్ర వ్యాపితంగా శిశుమందిర్ పాఠశాలలను నేటి సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా ఆధునీకరించడం, పునర్నిర్మించడంతో యావత్ సమాజం నేడు శిశుమందిర్ పాఠశాలలవైపు మొగ్గుచూపుతున్న విషయం మనందరికీ విదితమే.

అదేవిధంగా, "యువ భుజస్కంధాలపై ప్రౌఢ మస్తిష్కాలు" అన్న రీతిలో.. విద్యాభారతి, దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి శ్రీ లింగం సుధాకర్ రెడ్డి గారి మార్గదర్శనంలో, తెలంగాణ ప్రాంత ప్రభారి శ్రీ రావుల సూర్యనారాయణ గారి దిశానిర్దేశనంతో ఎందరో పూర్వవిద్యార్థుల అవిరామమైన కృషితో జరిగిన ఆనాటి ఆ మహాసమ్మేళన కార్యక్రమం తర్వాత తెలంగాణ ప్రాంతంలో శిశు మందిర్ పాఠశాలలలో చదువుకున్న ప్రతీ పూర్వవిద్యార్థినీ చేరుకునే లక్ష్యంగా విభాగ్ స్థాయి సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతూ వస్తోంది.

ఆ క్రమంలో గత సంవత్సరం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం రాంపూర్, మంచిర్యాల విభాగ్ లో సమ్మేళనం నిర్వహించడం ఆ తదుపరి సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా రాంపూర్ ఆవాసం పాఠశాలను ఆధునీకరించి, నవీకరించే దిశలో ఆ పాఠశాల పునర్నిర్మాణానికి పూర్వవిద్యార్థులు పూనుకోవడం గమనార్హం.

అదే క్రమంలో ఈ సంవత్సరం మంచిర్యాల విభాగ్ లో కళ్యాణిఖని పాఠశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం, ఆ పాఠశాల పునర్నిర్మించడానికి పూర్వవిద్యార్థులు సంకల్పించడం విశేషం.

అదిలాబాద్ విభాగ్ లో కిసాన్‌గల్లీ, భైంసా పాఠశాలలో గత నెల 1500 సంఖ్యతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం, ఆ పాఠశాలను ఆవాసం పాఠశాలగా ఆధునీకరించుకోవాలని స్థానిక పెద్దలు ఆలోచించడం జరిగింది. అదే క్రమంలో ఇందూర్ విభాగ్ లో కామారెడ్డి పాఠశాల, భాగ్యనగర్ విభాగ్ కందికల్ గేట్ పాఠశాల, శ్రీశారదాధామంలో శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పాఠశాలలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆ విధంగా పాఠశాల స్థాయిలో పూర్వవిద్యార్థి పరిషత్ ను బలోపేతం చేస్తూ, పూర్వవిద్యార్థులు శిశుమందిర్ పాఠశాలలకు పునర్వైభవ స్థితి సాధనకై కార్యోన్ముఖులవుటకు 2019లో జరిగిన మహా సమ్మేళనం స్ఫూర్తిదాయకమైనది. ★




**కోరుట్ల :–** శ్రీసరస్వతీ శిశుమందిర్ కోరుట్ల పాఠశాలలో 2 కె రన్ స్వదేశీ ... హర్ ఘర్ స్వదేశీ – ఘర్ ఘర్ స్వదేశీ అను నినాదంతో మారు మ్రోగింది. ★



**కులబ్‌గూర్ :–** శ్రీసరస్వతీ శిశుమందిర్ కులబ్‌గూర్ పాఠశాలలో 2 కె రన్ స్వదేశీ ... హర్ ఘర్ స్వదేశీ – ఘర్ ఘర్ స్వదేశీ అను నినాదంతో మారు మ్రోగింది. ★


# పసి హృదయం-పవిత్ర ఉదయం



**రచన:**
**విద్యాభారతి పండిత బృందం**


**పుస్తక పరిచయం :** అద్దేపల్లి నరసింహారావు

**మూ**డవ తరగతి నుండి పదవ తరగతి దాకా విద్యార్థులను మహోన్నతం, మహిమాన్వితం అయిన భారతీయ మార్గంలో తీర్చిదిద్దేందుకు ఉద్దేశించినవి 'సంస్కృతి బోధమాల' పుస్తకాలు. 'విద్యాభారతి సంస్కృతి శిక్షాసంస్థాన్-కురుక్షేత్రం' నిపుణులు శ్రమించి రూపొందించిన పుస్తకాలు ఇవి. పరీక్షలు, మార్కుల కోసం కాదు ఈ పుస్తకాలను రూపొందించినది. పసి ప్రాయం నుండే విద్యార్థులలో జాతీయ, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించి బాధ్యతాయుతమైన భారతీయ పౌరులుగా తీర్చిదిద్దడం ఈ పుస్తకాల లక్ష్యం. వాటిని పరిచయం చేసే వ్యాసాల పరంపరలో ఇది మొదటిది.




**సంస్కృతి బోధమాల-1**

**భా**రతీయ జ్ఞాన పరంపర ఆధారిత 'సంస్కృతి బోధమాల' ఇది. మూడవ తరగతి తో ప్రారంభం అయిన ఈ బోధమాల ముఖచిత్రం నుంచి చివరి పేజీదాకా ఆసాంతం ఆసక్తికరం. అంతేకాదు. బాల్యం నుండి విద్యార్థులను భారతీయ సంస్కారంతో తీర్చిదిద్దే అకుంఠిత దీక్ష అణువణువునా




కనబడుతుంది. ఆచార్యులు, తల్లిదండ్రులకు ఇచ్చిన సూచనలలో 'మన భారతమాత, మన మాతృభాష, మన వేషధారణ, మన పండుగలు, మన శాస్త్రాల పట్ల గౌరవము, స్వాభిమానం ఏర్పడాలి' అని పుస్తక ప్రకాశకులు పేర్కొన్నారు. ఈ గురుతర బాధ్యతను నిర్వర్తించడానికి సాధనమే ఈ బోధమాల.

విద్యార్థి దినచర్య ఎలా ఉండాలో సూటిగా చెప్పడం మొదలు కొని తాత్వికంగా లోతైన విషయాలను కూడా సరళంగా వివరించడానికి జరిగిన ప్రయత్నం పాఠకుడిని, శ్రోతను ఆశ్చర్య చకితులను చేస్తుంది. 'భగవంతుడు' విభాగంలో 'ఈ ప్రపంచమెంతో అందమైనది... దాని రూపాలు ఎన్నో వేలు' అని మొదలు పెట్టి 'అనేక రూపాలలోకే దేవుడు' అని ముగించడంలో ఉన్న తాత్త్విక చింతన విద్యార్థికి చిన్న ప్రాయంలో అర్థం కాకపోవచ్చు. ఈ జ్ఞానం విద్యార్థిలో ఇంకిపోయి వికసించే వయసు లేదా దశ వచ్చినప్పుడు ఆనాటి ఆ విద్యార్థే కాలక్రమంలో మహనీయులవుతారు. 'ప్రకృతి పంచ తత్త్వాలు', 'పంచ గ:లు మాన బిందువులు', 'సనాతన ధర్మం', 'మన శాస్త్రాలు' వంటివి ఈ తాత్త్విక చింతన పరిధిలోకే వస్తాయి. హోళి, దీపావళి పండుగల పరమార్థం వివరించే విభాగం, 'భారతీయ నెలలు', 'ఆరు ఋతువులు', 'మన నూతన సంవత్సరం' మొదలైన విభాగాలు పసి మేధస్సుకు పదునుపెడతాయి.

త్వమేవ మాతాచ పితా త్వమేవ
త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ
త్వమేవ సర్వం మమదేవదేవ

అర్థం: నీవే తల్లివి నీవే తండ్రివి
నీవే భ్రాతవు నీవే మిత్రుడవు
నీవే విద్యవు నీవే ధనము
నీవే స్వామి నా సర్వస్వము

ఈ ప్రార్థనా గీతానికి 'బాల వినయం' అని శీర్షిక పెట్టారు రచయితలు. ఏ వయసు వారయినా ఉండవలసిన వినయం అది. దానిని బాల్యం నుంచి నేర్పడమే ఈ బోధమాల లక్ష్యం. అందమైన చిత్రాల తో రంగురంగుల పూలమాల వలె రూపుదిద్దుకున్నదీ పుస్తకం. ★

**ప్రచురణ**

శ్రీసరస్వతీ విద్యాపీఠం

ఫోన్.నెం. 040-23316084, 9441866647లో సంప్రదించవచ్చు.

**నిర్వహణ**

శ్రీ సరస్వతీ విద్యాపీఠం-తెలంగాణ

విద్యాభారతి-ఆంధ్రప్రదేశ్

(24వ పుట తరువాయి భాగం ...)

కారణమయ్యాడు. కుట్ర పూరితంగానో, వెర్రి ఆవేశంలోనో జన్మనిచ్చిన వారిని, కన్నబిడ్డల్ని హతమార్చి ఎవరైనా బావుకునేదేంటి... కటకటాల్లో మగ్గిపోవడం, అందరి ఛీత్కరింపులు పొందడం తప్ప! అసలు తమ ఆకాంక్షల్ని , వాటిలోని నిజాయితీని తల్లిదండ్రులతో ధైర్యంగా చెప్పలేనప్పుడు. తమ సంతానం ఇష్టాయిష్టాల గురించి కనీస మాత్రం ఆలోచించలేనప్పుడు కుటుంబానికి అర్థమేముంటుంది?

అహంకారం, అపోహలు, చెడు వ్యసనాలు, ఆర్థిక సమస్యలు దంపతుల మధ్య మనస్పర్థలకు దారితీస్తున్నాయి. సోషల్ మీడియా పరిచయాలు అక్రమ సంబంధాలకు అంటుకడుతున్నాయి. పరస్పర నమ్మకం, సంయమనం లోపించిన బతుకుల్లో దారుణ హత్యలూ చోటుచేసు కుంటున్నాయి. వట్టి అనుమానంతో ఇటీవల హైదరాబాద్‌లో ఒకడు రోకలితో భార్య తలపై మోది చంపేశాడు. ఆ పై ఆ సంగతిని సెల్‌ఫోన్‌లో స్టేటస్‌గా పెట్టుకున్నాడంటే అతని మెదడు ఎంతగా పుచ్చిపోయి ఉండాలి? మచిలీపట్నంలో మరో వ్యక్తి ప్రియురాలితో కలిసి కట్టుకున్న భార్య ఊపిరితీశాడు. పరాయి వ్యక్తుల మోజులో పడి భర్తల ప్రాణాలను బలిగొంటున్న కొందరు భార్యల విపరీత మనస్తత్వాలు గగుర్పాటుకు గురిచేస్తున్నాయి. యన్.సీ.ఆర్.బీ. లెక్కల ప్రకారం 2023లో దేశవ్యాప్తంగా దాదాపు పద్నాలుగు వందల హత్యలకు అక్రమ సంబంధాలే కారణం. కుటుంబ కలహాల్లో మరో మూడువేల మంది కడతేరి పోయారు. ఇవన్నీ, మన కుటుంబ బంధాలు పతనవుతున్న తీరుకు అద్దంపట్టేవే!

క్షణికావేశంలో పెద్దలు దారుణాలకు పాల్పడు తుండటంతో పిల్లలు అనాథలవుతున్నారు. తల్లిదండ్రుల తగవులాటల మధ్య పెరుగుతున్న చిన్నారులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ పీడకలలు వారిని జీవితాంతం వెంటాడుతున్నాయి. ఒక్కోసారి స్వల్ప కారణాలు ప్రాణాంతక మవుతున్నాయి. రొయ్యలు వండమంటే భార్య కోడిగుడ్డు కూర చేసిందని తూర్పుగోదావరి జిల్లాలో ఓ వ్యక్తి గడ్డిమందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు. ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడొద్దన్నందుకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో భర్తపై భార్య గొడ్డలితో దాడికి తెగబడింది. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో దంపతులు సర్దుబాటుకు ససేమిరా అంటున్న పరిస్థితుల్లో విడాకుల కేసులు పెరుగుతున్నాయి. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర వంటి చోట్ల విడాకుల రేటు జాతీయ సగటును మించి ఉంటోంది. భారతదేశ కుటుంబ వ్యవస్థ గురించి విదేశాల్లో గొప్పగా చెప్పు కొంటుంటారు. మన వివాహ వ్యవస్థ మీద గౌరవంతో దాని గురించి తెలుసుకోవడానికి ప్రపంచంలో ఎంతోమంది ఆసక్తి చూపిస్తుంటారు. వారిలో కొందరు మన పద్ధతులను పాటించడానికి ముందుకొస్తుంటారు. అలాంటిది దేశంలో పరిస్థితులు అంతకంతకూ దిగజారుతుండటమే దిగ్భ్రాంతపరుస్తోంది. వ్యక్తిని ఉన్నతుడిగా తీర్చిదిద్దే కుటుంబం బలంగా ఉండాలంటే-ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కు ప్రాధాన్య మివ్వాలి. వివాహం తరువాత ఎదురయ్యే సవాళ్లను నిభాయించడంపై ముందుగానే అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రతిరోజు తమ పిల్లలకు కొంత సమయం కేటాయించి మంచి చెడులు తెలియజెప్పాలి. అన్నింటికన్నా ప్రధానంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు కుటుంబ విలువలను పరిచయం చేయాలి. యుక్త వయస్సు పిల్లలకు కార్లు ఇవ్వడంతో పాటు, విచ్చలవిడి వినోదాలకు డబ్బు అందజేస్తున్న తల్లిదండ్రులే 'డ్రంకెన్ డ్రైవింగ్' ప్రమాదాలకు ప్రధాన బాధ్యులంటూ మహారాష్ట్రలోని పూణెలో ఇద్దరు మృతికి కారణమైన 'పోర్షె' కారు ప్రమాదం(2024) ఘటనలో ముగ్గురు నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ సందర్భంగా 02.02.2026 సుప్రీం కోర్టు ఆక్షేపించింది. పిల్లలను నియంత్రించలేని స్థితిలో తల్లిదండ్రులున్నారని వ్యాఖ్యానించింది. మనిషిని ఉన్మత్తుడిగా మారుస్తున్న మద్యం, మత్తుమందుల వినియోగాన్ని కట్టడి చేయాలి. ఎప్పుడూ ఓట్ల లెక్కలేసుకుంటూ కూర్చోవడం కాకుండా నిజమైన సమాజ సంక్షేమం గురించి నాయకులు కాస్తన్నా పట్టించుకున్నప్పుడే ఇవన్నీ వాస్తవరూపం దాలుస్తాయి! ★

# పిల్లలు నేర్పిన పాఠాలు



– రావుల సూర్యనారాయణ

**"ఆకలి ఎవరికైన ఆకలే" :–** (ఆంధ్రప్రదేశ్ పర్యటనలో వచ్చిన అనుభవాలు) పాఠశాల పర్యటనలో భాగంగా మధ్యాహ్నం ఒక పోషకుని ఇంట్లో భోజనం ఏర్పాటు చేశారు. ఆ ఇంట్లో 7వ తరగతి, 5వ తరగతి చదివే ఇద్దరు పిల్లలున్నారు. ఆ పిల్లలతో సరదాగా మాట్లాడుకుంటూ భోజనం చేస్తున్నాను. ఇదే సమయంలో ఒక ముసలి బిచ్చగత్తె ఇంటి ముందుకు వచ్చి "అమ్మా బాగా ఆకలి వేస్తుంది. కడుపు మాడి పోతుంది. కొంచెం అన్నం పెట్టమ్మా". అని అంది. "నా పిల్లలు కూడ ఆకలితో ఉన్నారు. వారికి భోజనం పెడుతున్నాను, వారి భోజనం పూర్తైన తదుపరి నీకు పెడుతాను ఇంటి ముందు కూర్చో" అని ఆ తల్లి అంది.

ఈ మాటలు విన్న 5వ తరగతి బాబు "ఆకలి ఎవరికైన ఆకలే అమ్మా" అని తల్లికి చెప్పి మేం తింటూ ఉంటాము. నీవు వెళ్ళి ముందుగా ఆ ముసలమ్మకు అన్నం పెట్టి రమ్మని తెలిపాడు. ఆ తల్లి నా వైపు చూసింది. ముందుగా బాబు చెప్పిన పని చేయమని తెలిపాను. తల్లి వెళ్ళి ముసలమ్మకు అన్నం పెట్టి పని పూర్తి చేసింది. మా భోజనం కూడ పూర్తయింది. ఈ సంభాషణ ముసలమ్మ బయటి నుండి విన్నది. నేను పిల్లలతో పాఠశాలకు బయలు దేరుతూ ఉంటె ఇంటి ముందు చెట్టు క్రింద భోజనం చేస్తున్న ముసలమ్మ బాబును నీరు కావాలని అడుగగానే బాబు ఇంట్లోకి వెళ్ళి నీరు తెచ్చి ఇచ్చాడు. "నీలాంటి వారు నిండ నూరేళ్ళు బ్రతకాలి బాబు" అని దీవించింది. ఆ పిల్లవానిలో నేను ఒక మంచి పని చేశాననే తృప్తి, ఆనందం కనిపించింది. ఆ తదుపరి పిల్లవానిని ఆ విధంగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశాను.

**అమ్మా! నీవు మారాలి :–** రాయలసీమ పర్యటనలో గత సం॥ము ఒక పూర్వాచార్యుని ఇంటికి వెళ్ళాను. రాత్రి అక్కడే బస చేశాను. భోజనం అనంతరం కొద్దిసేపు పిల్లలతో మాట్లాడిన తదుపరి వారు పడుకొన్నారు. ఆ దంపతులతో పిల్లలు వారి వ్యవహారం, వారి స్నేహితులు, వారికి చెప్పవలసిన కథలు, వారిలో వస్తున్న మార్పులను గమనించడం మొదలగు విషయాల గురించి మాట్లాడుతున్నప్పుడు ఆ గృహిణి కృష్ణవేణి వారి 5వ తరగతి అబ్బాయి వ్రాసిన చీటి తీసికొని వచ్చి నవ్వుతూ నా చేతిలో పెట్టింది. ఆ చీటిలో "అమ్మా నీవు మారాలి" అని ఉంది. ఏ సందర్భంలో ఈ చీటి వ్రాసాడు అని నేను అడిగాను. ఈ వృత్తాంతమును ఆ తల్లి ఈ విధంగా తెల్పింది.

వాళ్ళ బాబు ఆనంద్ 6వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల వారి ఇంటికి దగ్గరగా ఉండడం వల్ల ప్రతిరోజు మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేస్తాడు. అదే విధంగా ఒక రోజు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి బయలు దేరుతున్న సమయంలో అదే తరగతి చదువుతున్న రమేశ్, అతని చెల్లెలు సుమ బాధపడుతూ కన్పించారు. ఆనంద్ కారణమడిగాడు రమేశ్‌ను. రమేశ్, సుమ ప్రతి రోజు ఉదయం ఆర్.టి.సి. బస్సులో 8 కి.మీ. దూరంలో గల ఒక గ్రామం నుండి పాఠశాలకు వస్తారు. వాళ్ళ నాన్న ఒక షాప్‌లో అదే నగరంలో గుమస్తాగా పని చేస్తాడు. ప్రతి రోజు ఆ గ్రామం నుండి పిల్లలకు మధ్యాహ్నం కొరకు భోజనం తెచ్చి ఇచ్చి ... షాపుకు వెళుతాడు. కాని రమేశ్ నాన్న గారు ఆ రోజు భోజనం తేలేదు. చెల్లెలు ఆకలితో ఏడుస్తూ ఉంది. ఉదయం కూడ తిని రాలేదు. ఇదీ సంగతి అని తెల్పాడు రమేశ్.

ఆనంద్ ఏ మాత్రం ఆలోచించకుండా మా ఇంటికి వెళ్దాం రండి! భోజనం చేద్దాం అని రమేశ్, అతని చెల్లెలు సుమను తన ఇంటికి తీసికొని వెళ్ళాడు. వాళ్లను ముందు గదిలో కూర్చుండ బెట్టి, వంట ఇంట్లో ఉన్న అమ్మ వద్దకు వెళ్ళి పరిస్థితి వివరించి "ఈ రోజు నాకు ప్రతి రోజు పెట్టే భోజనంలో సగం మాత్రమే అన్నం పెట్టు, నీవు మాతో తిన

వద్దు. మేము వెళ్ళిన తదుపరి నీవు వంట చేసికొని తిను. వంట చేసిన మొత్తం అన్నాన్ని మా ముగ్గురికి పెట్టు". అని తెల్పాడు. తల్లి విసుక్కుంటూ నీవు ఎప్పుడు ఇంతే! ముందుగా చెప్పవచ్చు కదా! సరే లే! వచ్చి కూర్చొని తినండి, అని ఆ ముగ్గురికి కడుపునిండా భోజనం పెట్టింది. ఆ వంట సరిపోయింది. తృప్తిగా తిని పిల్లలు వారు పాఠశాలకు వెళ్లుతున్న సమయంలో అమ్మా! భగవద్గీత పుస్తకములో నేను ఒక చీటి పెట్టాను భోజనం చేసిన తదుపరి చూడుమని ఆనంద్ అమ్మకు చెప్పాడు. రమేశ్, సుమలు ఆనంద్ తల్లికి కృతజ్ఞతా పూర్వక నమస్కారాలు తెల్పి వెళ్లారు.

తల్లి కృష్ణవేణి వంట చేసుకొని భోజనం చేసి పాత్రలు శుభ్రం చేసి విశ్రాంతి కొరకు వెళ్ళుతుండగా తన బాబు ఆనంద్ చెప్పిన మాట జ్ఞాపకం వచ్చి భగవద్గీత పుస్తకం లోని చీటి తీసి చూసింది అందులో "అమ్మా నీవు మారాలి" అని యుంది. ఏంటి? వీడు ఇలా వ్రాశాడు అని విశ్రాంతి కొరకు మంచం పై పడుకుంది కాని నిద్రరావటం లేదు. ఆ చీటి గురించే ఆలోచిస్తుంది. కాసేపు అటు, ఇటు మంచంపై దొర్లింది. నిద్ర పట్టడం లేదు, లేచి ఇంటి పనులు చేసుకొని "టీ" త్రాగి పిల్లవాని రాకకై ఎదురు చూడసాగింది.

సాయంత్రం 5 గంటలకు ఆనంద్ ఇల్లు చేరుకున్నాడు. ఉపాహారం తినిపించింది. పాలు త్రాగించి చీటి విషయం అడిగింది తల్లి కృష్ణవేణి.

ఎందుకలా వ్రాశావు? నేను ఎలా మారాలి? నీ అభిప్రాయం ఏమిటి? తల్లికి ఇలా వ్రాయవచ్చా? నేనేమి తప్పు పని చేసానని ఇలా వ్రాసావు? అని కోపంగా మందలించింది.

అమ్మా! ఈ రోజు నేను నా స్నేహితుడు రమేశ్‌ను, అతని చెల్లెను భోజనానికి తీసికొని వచ్చాను. నీవు భోజనం పెట్టావు బాగుంది. కాని ప్రారంభంలో నేను చెప్పినపుడు నీవు విసుక్కోవడం బాగా అనిపించలేదమ్మా! ఆ మాటలు ఆ పిల్లలిద్దరూ విన్నారు. వారు కాస్త ఇబ్బంది పడుతూ తిన్నారు. అదే భోజనం మీరు ఆనందంతో పెడితే మీకు, నాకు ఆ పిల్లలిద్దరికి చాలా సంతోషంగా ఉండేది కదా! అందుకే నేనిలా వ్రాశాను. తప్పుంటే క్షమించమ్మా, అని పాదాలకు నమస్కారం చేశాడు ఆనంద్. ఆనంద్‌ను తల్లి తన హృదయానికి హత్తుకొని ఆనంద బాష్పాలు రాల్చింది. తన కుమారుడి యొక్క ఈ గొప్ప ఆలోచనను విని గర్వించింది. ఆ సంఘటన ద్వారా నాలో మార్పు వచ్చింది. నేను మారాను. నన్ను మార్చింది మా కుమారుడే అని ఈ వృత్తాంతము చెప్పి ముగించారు. ★



**కార్వాన్ :-** శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల కార్వాన్ లో ఘనంగా వార్షికోత్సవం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి రూపాలక్ష్మి (టి.వి& మూవీ ఆర్టిస్ట్, ఫిల్మ్ ఫేర్ అవార్డు గ్రహీత) పాల్గొన్నారు. ప్రధాన వక్తగా శ్రీ తక్కళ్ళపల్లి తిరుపతి రావు (చాన్సలర్ – మణిపూర్ యూనివర్సిటీ & అధ్యక్షులు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ) విచ్చేశారు.

అతిథులుగా డాక్టర్ విజయ్ కుమార్ (డెర్మటాలజిస్ట్ & పూర్వ విద్యార్థి), శ్రీ వాత్సవ్ (రోటరీ క్లబ్ సభ్యులు), శ్రీ పరమానంద బన్సల్ (జిల్లా అధ్యక్షులు శ్రీ సరస్వతీ విద్యాపీఠము భాగ్యనగర్), శ్రీ జమాల్పూర్ కార్ గంగాధర్ (జిల్లా కార్యదర్శి, శ్రీ సరస్వతీ విద్యాపీఠము భాగ్యనగర్), శ్రీ కాసోజు భూషణ్ (విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్, భాగ్యనగర్), శ్రీ మెట్టోళ్ల సాయినాథ్ (సంగీత ప్రముఖ్, దక్షిణ మధ్య క్షేత్ర ప్రముఖ్, విద్యాభారతి), శ్రీ పుప్పాల వెంకటేశ్వరరావు (సమితి అధ్యక్షులు), శ్రీ రావుల కేశవరావు (సమితి సహ కార్యదర్శి), శ్రీ చక్రవర్తుల శ్రీనివాస్ (పాఠశాల కార్యదర్శి), శ్రీ కాడిగె మురళీధర్ రావు (కోశాధికారి), శ్రీ అశోక్ (పాఠశాల కమిటీ సభ్యులు), శ్రీమతి భారతి (అఖిల భారతి అధ్యక్షురాలు), పూర్వ విద్యార్థులు, హితైషులు, పోషకులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమ అధ్యక్షులుగా వ్యవహరించిన శ్రీ చాట్ల వజ్రలింగం (పాఠశాల అధ్యక్షులు) శ్రీ సరస్వతీ విద్యాపీఠ

వార్తలు

# శ్రీ సరస్వతీ విద్యాపీఠము(రి)1973లో-ఆవిర్భావ దినోత్సవము

- కె.వి.సత్యనారాయణ

**నా**టి నుండి శిశుమందిరాలలో విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవంలో విద్యార్థులు, ఆచార్యులు-పోషకులు, హితైషులందరూ పాల్గొనాలని, అందరూ తప్పక నిధి సమర్పణ చేయాలని చెప్పబడింది. ఆ విధంగా దశాబ్దాలతరబడి పాఠశాలలో ఈ కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొనేవారు.

విద్యాపీఠమనే సంస్థ ఒక వ్యవస్థ. ఇది యజమాన్యం, ఉద్యోగులకు సంబంధించి మాత్రమే ఆ రోజున సంస్థ అభివృద్ధికై సంస్థలో పనిచేస్తున్న వాళ్ళుకూడా నిధి సమర్పించేవారు. సంస్థాపక మండలి అని, సంచాలన సమితి అని ప్రారంభములో వ్యవస్థలుండేవి. సంస్థాపక మండలి పేరులో మార్పు చేయమని ప్రస్తావన వచ్చింది. ఇతర సంస్థలకున్నట్లు గానే పాలకమండలి పేరుతో సంస్థ కార్యకలాపాలు ప్రారంభించబడ్డాయి.

సంస్థాపక మండలిలో ఆచార్య ప్రతినిధులను ఎంపిక చేయనైనది. పాలకమండలిలో ఆచార్య ప్రతినిధులు లేరు. ఆవిర్భావ దినోత్సవంలో నిధి సమర్పణ నామ మాత్రంగానే మిగిలిపోతున్నది. అవసరమైన మార్పులు, చేస్తూ హిందుత్వనిష్ఠను పెంచే కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. నిధినుండి సన్మానాలు, బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంస్థపై భారం పడకుండా విశేష వ్యక్తులు, ఉద్యోగులు, పోషకులు, హితైషులు ఈ కార్యక్రమములో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. సంస్థను దృష్టిలో ఉంచుకొని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని అలాగే విద్యాపీఠ ఆవిర్భావ నిధి సేకరణ యొక్క ప్రత్యేకత, ఉద్దేశ్యము తెలియజేయగలరు. విద్యాపీఠ కార్యకర్తలందరూ జీవన భోగులు కాదు. సంస్థ అభివృద్ధి తమపైననే ఉందని గుర్తుచేస్తు .... విద్యాపీఠ పురోగతికి అకుంఠిత దీక్షతో పనిచేయాలని, ఇది ఈనాటి మన ఉత్సవ ప్రాముఖ్యతగా దృఢంగా నిలుపుకోవాలి. ★

ధ్వజమును ధ్వజారోహణ గావించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతో ఆకట్టుకున్నాయి.వివిధ అంశాలలో విజేతలైన విద్యార్థులకు అతిథులచే బహుమతి ప్రదానం చేయనైనదని పాఠశాల ప్రధానాచార్యులు శ్రీమతి పోల రాజేశ్వరి గారు తెలిపారు. ★



**అమరాపురం :-** శ్రీ సరస్వతీ విద్యామందిర్ అమరాపురం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ★



**నెల్లూరు** జి.వి.ఆర్. విద్యా సంస్థలలో సరస్వతీ పూజ నిర్వహించిన విద్యాధికారి మురళీధర్, కార్యదర్శి సాంబశివరావు, కరస్పాండెంట్ రామదండు. ★

**మనకు లభించే చిన్న అవకాశాలే భవిష్యత్తులో ఉన్నత శిఖరాన్ని చేరుస్తాయి.**
**- బెంజమిన్ ఫ్రాంక్లిన్**



**అహోబిలం:–** శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారు మరియు శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద స్వామి వారు అహోబిలం పాఠశాలను సందర్శించారు. వీరి ఆశీస్సులతో పాఠశాల నిర్వహించబడుచున్నది. పూజ కార్యక్రమం, హోమము, చేసిన తదుపరి స్వామీజీ విద్యార్థులకు, పోషకులకు ఆశీ:ప్రసంగంచేశారు. ఈ కార్యక్రమంలో డా॥ జి.రామకృష్ణారెడ్డి –అనంతపురం సమితి అధ్యక్షులు, శ్రీ విప్పల శివనాగి రెడ్డి –నంద్యాల జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యకారిణి, ఇతర సమితి పెద్దలు, పాఠశాల కార్యకారిణి, అనంతపురం సంచాలిత సమితి సభ్యులు శ్రీ కానాల మాధవరావు గారు మరియు దత్తపీఠం ప్రతినిధి శ్రీ కె.సుబ్బారావు గారు పాల్గొన్నారు. ★

---





**నిట్టూరునిలయం–పామిడి:–** శ్రీ సరస్వతీ విద్యామందిరం నిట్టూరునిలయం పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం వసంతపంచమి రోజున వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థలదాత కీర్తిశేషులు శ్రీ నిట్టూరునారాయణ రావు వారసులైన Dr. శ్రీ ఉదయ్ శంకర్ కుటుంబంతో రావడం విశేషం. ఇంకా వీరితో పాటు మాజీ శాసనసభ సభ్యులు మరియు దాతలు ఐన శ్రీ కొట్రికే మధుసూదన్ గుప్తా , ప్రస్తుతం శాసనసభ సభ్యులు శ్రీ గుమ్మనూరుజయరాం, అనంతపురం సమితి కార్యదర్శి, శ్రీ పరుచూరు రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి శ్రీ కాకర్ల రాఘవయ్య , భవన నిర్మాణం అధ్యక్షులు శ్రీ బల్లు శ్రీనివాస రెడ్డి , నిట్టూరునిలయం సమితి అధ్యక్షులు శ్రీకాసంశెట్టి సాయిప్రకాష్, ప్రబంధకారిణి సభ్యులు, దాతలు, పోషకులు, పూర్వవిద్యార్థులు, పురప్రముఖులు పాల్గొన్నారు. వక్తలు తమ సందేశంలో సరస్వతీ విద్యామందిరాల కృషిని, ప్రత్యేకతను వివరించారు. ★

# శ్రద్ధాంజలి



**వెలుగోడు:–** శ్రీ సరస్వతీ విద్యామందిర్ పాఠశాల వెలుగోడు అధ్యక్షులుగా, సమితి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించిన డా॥ చంద్ర శివశంకర్ రెడ్డి గారు తేది:23.1.2026న పరమపదించారు. వారి దివ్య ఆత్మకు సద్గతులు కలగాలని సర్వేశ్వరుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటూ అలియాబాద్ పాఠశాల మరియు శ్రీ సరస్వతీ విద్యాపీఠం శ్రద్ధాంజలి ఘటించింది. ★

---



**అలియాబాద్ :–** శ్రీ సరస్వతీ విద్యామందిర్ అలియాబాద్ పాఠశాల సమితి కార్యదర్శి శ్రీ వంగేటి కేశవర్ధన్ రెడ్డి గారు తేది:09.02.2026 న పరమపదించారు. వారి దివ్య ఆత్మకు సద్గతులు కలగాలని సర్వేశ్వరుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటూ అలియాబాద్ పాఠశాల శ్రద్ధాంజలి ఘటించింది.

★

# విద్యాభారతి - ఆంధ్రప్రదేశ్

## 2026 ఆచార్య ప్రశిక్షణ వర్గ మే 01 నుండి మే 16 వరకు

### ఆచార్య ప్రశిక్షణ వర్గలు - తేదీలు

| వర్గల | వివరములు | తేదీలు | రోజులు | శుల్కము |
|---|---|---|---|---|
| 1. | పూర్వప్రాథమిక పూర్వార్థ వర్గ (అరుణ నుండి 2వ తరగతి వరకు) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 2. | పూర్వప్రాథమిక ఉత్తరార్థ వర్గ (అరుణ నుండి 2వ తరగతి వరకు) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 3. | ప్రాథమిక పూర్వార్థ వర్గ (3,4,5 తరగతులు బోధించువారికి) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 4. | ప్రాథమిక ఉత్తరార్థ వర్గ (3,4,5 తరగతులు బోధించువారికి) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 5. | మాధ్యమిక, ఉన్నత పూర్వార్థ వర్గ (6,7) (8,9,10) తరగతులు బోధించువారికి | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 6. | మాధ్యమిక, ఉన్నత ఉత్తరార్థ వర్గ (6,7) (8,9,10) తరగతులు బోధించువారికి | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 7. | ప్రధానాచార్యుల వర్గ | 17.05.2026 మధ్యాహ్నం నుండి 21.05.2026 మధ్యాహ్నం వరకు | 05 | 1,500/- |

**వర్గ కేంద్రము :-**

1. ప్రిపరేటరీ లెవెల్, మిడిల్ అండ్ సెకండరీ లెవెల్ శిక్షార్థులు చేరుకోవలసిన స్థలము :-
   శ్రీ రామకృష్ణా డిగ్రీ & పి.జి. కళాశాల, యస్.బి.ఐ. కాలనీ, నంద్యాల.
2. **సంప్రదింపులకు :-**
   1) శ్రీ వి.సి.నరసింహులు -9493546753 2) శ్రీ వి.కృష్ణమోహన్ -9492348528
   3) శ్రీ విజయ్ కుమార్-7386249875 4) శ్రీ నారాయణ -9849693149

RNI No. : 32283
SPHOORTHY (MONTHLY)
Volume : 50 Issue : 03
March - 2026

Postal Reg. No. : D/RNP/HCD-1204/2024-26
Published on 25th of Every Month
Posted on 29th & 30th Every Month
Posting at BPC-IV Partika Channel, Nampally, Hyderabad-01




శ్రీవిద్యారణ్య ఇంటర్‌నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో రన్ ఫర్ స్వదేశీ 2 K రన్ నిర్వహించారు. భారతీయ ఉత్పత్తుల ప్రాముఖ్యాన్ని చాటిచెపుతూ, స్వదేశీ వస్తువుల వాడకాన్ని వివరిస్తూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వదేశీ వస్తువులనే వాడుదాం ఆర్థిక వ్యవస్థను బలపరుద్దాం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ ర్యాలీ స్థానికులని విశేషంగా ఆకర్షించింది. ఆలోచింపచేసింది.



సరూర్‌నగర్:– శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో విజ్ఞాన మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ పూర్వ ప్రాంత సంచాలకులు శ్రీ లక్ష్మీనాథాచార్యులు, భాగ్యనగర్ విభాగ్ ప్రముఖ్ శ్రీ కె. భూషణ్, భాగ్యనగర్ ప్రముఖ్ శ్రీ శ్రీధర్, పర్యావరణ ప్రముఖ్ శ్రీ రాఘవేంద్ర, ఆర్ ఎస్ ఎస్ పర్యావరణ ప్రముఖ్ శ్రీ రాజగోపాల్, పాలిటెక్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ యాది రెడ్డి పాఠశాల కమిటీ సభ్యుడు శ్రీ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలను తిలకించి వారిని ప్రశంసించారు.

If undelivered please return to : **Sri Saraswathi Vidya Peetham**, 6-3-597/A/7, *Venkataramana Colony*, Khairatabad, Hyd-04.